

మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 38 | కర్నూలు | మంగళవారం 04 మార్చి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



విలేకరులు కావలెను




## గిర్ అభయారణ్యంలో పర్యటించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ జాతీయ ఉద్యానవనంలో జంగిల్ సఫారీని ఆస్వాదించారు. ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలో ఉన్న రాష్ట్ర అటవీ శాఖ అతిథి గృహం సింగ్ సదన్‌కు ప్రధాని మోదీ చేరుకున్నారు. రాత్రి విశ్రాంతి తర్వాత సోమవారం ఉదయం జంగిల్ సఫారీకి వెళ్ళారు. ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయంలో ప్రార్థనలు చేశారు.ప్రధాని మోదీ సఫారీలో వెళుతుండగా నేషనల్ పార్క్‌లో సింహాలు సూర్యరశ్మిని ఆస్వాదిస్తూ కనిపించాయి. ఆ దృశ్యాలను తన చేతిలోని కెమెరాలో బంధిస్తూ ముందుకు సాగారు. మధ్యలో ఒకచోట జీపు ఆపించి ప్రధానమంత్రి పలాష్ పువ్వులు కోశారు. వసంతకాలంలో మాత్రమే ఈ పువ్వులు విరబూస్తాయి. ఈ విశేషాలను చెప్తూ వన్యప్రాణులను సంరక్షించి, వాటి వైవిధ్యాన్ని కాపాడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ భూమిపై జీవవైవిధ్యం, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 'ఈ రోజు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ఈ భూమి అద్భుతమైన జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మన అంకితభావాన్ని ప్రకటిద్దాం' అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యులు అవ్వాల్సిన అవసరం ప్రధాని పేర్కొన్నారు. ఈ జాతుల భవిష్యత్తును రక్షించండి. వన్యప్రాణులను కాపాడటంలో భారతదేశం చేస్తున్న కృషిని చూసి గర్విస్తున్నట్లు తెలిపారు. గిర్ జాతీయ ఉద్యానవనంలో ఆసియా సింహాలకు సంబంధించిన ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2900 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధి ద్వారా ఆసియా సింహాల సంరక్షణ పనులు జరుగుతాయి. ప్రస్తుతం ఆసియా సింహాలు కేవలం గుజరాత్‌లోనే ఉన్నాయి. ఇవి 9 జిల్లాల్లోని 53 తాలూకాల్లో దాదాపు 30 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయి. జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియాలో వన్యప్రాణుల కోసం 'జాతీయ రిఫెరల్ సెంటర్' కూడా నిర్మిస్తున్నారు. అలాగే, వన్యప్రాణులను ట్రాక్ చేయడానికి గిర్ నేషనల్ పార్క్‌లో ఒక పర్యవేక్షణ కేంద్రం, ఆసుపత్రిని నిర్మించారు. లయన్ సఫారీ ఆస్వాదించాక జాతీయ వన్యప్రాణి బోర్డు (ఔఃచిబ) ఏడవ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. జాతీయ వన్యప్రాణి బోర్డులో అటూ, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ఔఉూ ప్రతినిధులు, వన్యప్రాణి అధికారులు, రాష్ట్ర కార్యదర్శులు సహా 47 మంది సభ్యులు ఉన్నారు. సమావేశం తర్వాత, ప్రధాని మోదీ గిర్ జాతీయ ఉద్యానవన మహిళా ఉద్యోగులతో కూడా సమావేశమయ్యారు.

## ఏ.పి.లో మళ్ళీ ఎన్నికల నోటిఫికేషన్

### ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్

అమరావతి:మార్చి 3:((శ్రీచక్ర) ఏపీలో ఐదు ఎమ్మెల్సీ కోట ఎమ్మెల్సీ స్థానాలకు సోమవారం నోటిఫికేషన్ విడుదల అయింది. నోటిఫికేషన్ విడుదలైన మరుక్షణమే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది. ఇప్పటికే షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది.అమరావతి: ఏపీలో ఐదు ఎమ్మెల్సీ కోట ఎమ్మెల్సీ స్థానాలకు సోమవారం నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలకు అవకాశముంటుంది. 11న నామినేషన్ల పరిశీలన, 13 నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహిస్తారు. జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు..యనమల రామకృష్ణుడుల పదవి కాలం ఈ నెల 29 తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సాధారణ పరిపాలనా శాఖ సీఈఓ వివేక్ యాదవ్




నోటిఫికేషన్ విడుదల చేశారు.ఎన్నికల కోడ్ అమలు...నోటిఫికేషన్ విడుదలైన మరుక్షణమే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది. ఇప్పటికే షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఖాళీ అయిన ఐదు స్థానాలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు, పిఠాపురంలో సీటు త్యాగం చేసిన వర్మకు ఎమ్మెల్సీ స్థానాలు ఇస్తున్నట్లుగా సమాచారం. ఇక మిగిలిన మూడు స్థానాలకు వివిధ సామాజిక వర్గాల నుంచి పోటీ కనిపిస్తోంది. ఎవరిని ఎంపిక చేయాలన్నది కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మరోవైపు వైఎస్సార్‌సీపీకి సంఖ్యాబలం లేని కారణంగా ఒక్క స్థానం కూడా దక్కే అవకాశాలు లేవు.కాగా ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అసెంబ్లీ డిప్యూటి సెక్రటరీ ఆర్ వనితారాణిని ఎన్నికల కమిషన్ నియమించింది. మరో ఇద్దరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కూడా నియామించింది. సోమవారం నుంచే ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తారని సాధారణ పరిపాలనాశాఖ సీఈఓ వివేక్ యాదవ్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

## బడ్జెట్‌పై ప్రజల నుంచి సూచనలు కోరిన సీఎం



న్యూఢిల్లీ: మార్చి 3:(శ్రీచక్ర))ఢిల్లీ బడ్జెట్ పై బీజేపీ ప్రభుత్వం దృష్టి సారించింది. బడ్జెట్ రూపకల్పనలో ప్రజలు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరింది. డిల్లీ బడ్జెట్‌ను మార్చి 24-26 మధ్య ప్రవేశపెట్టనున్నట్టు ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటించారు. అన్ని వర్గాల ప్రజల సూచలను చేరుసస్తూ 'వికసిత్ ఢిల్లీ' విజన్‌ను బడ్జెట్ ప్రతిబింబిస్తుందని సోమవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు."ఈ బడ్జెట్ 'వికసిత్ ఢిల్లీ' బడ్జెట్. ఇందులో ప్రజలు ఇచ్చే సూచనలను చేర్చే ప్రయత్నం చేస్తున్నాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మహిళలకు ఆర్థిక సాయం, కాలుష్య నియంత్రణ, పేదలకు చవకగా నాణత్య కలిగిన ఆహారం, వయోవృద్ధులకు హెల్త్ ఫెసిలిటీ, గంగా జలాల ప్రక్షాళన వంటి హామీల అమలుకు ప్రయత్నిస్తున్నాం" అని రేఖా గుప్తా తెలిపారు. మహిళా సమ్మాన్ యోజనతో సహా బీజేపీ ఇచ్చిన హామీలన్నింటినీ బడ్జెట్‌లో చేర్చనున్నట్టు సీఎం తెలిపారు. మార్చి 5న దీనిపై చర్చించేందుకు మహిళా సంస్థలన్నింటినీ విధాన సభకు ఆహ్వానిస్తున్నామనీ, బడ్జెట్‌పై వారంతా తగిన సూచనలు, సలహాలు ఇవ్వవచ్చని చెప్పారు. బడ్జెట్‌పై సలహాలను వాట్సాప్ నెంబర్ (9999962025)కు పంపాలని ప్రజలను ఆమె కోరారు.




విజయవాడ, మార్చి 3:మార్చి 3:(శ్రీచక్ర) గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో సీఐడీ అధికారులు కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేశారు. దీనిపై వర్చువల్‌గా వల్లభనేని వంశీని విచారించింది న్యాయస్థానం. ఈ నెల 17 వరకు మాజీ ఎమ్మెల్యేకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ ఏ71గా ఉన్నారు. కాగా.. వంశీకి సంబంధించి కేసులపై ఈరోజు (సోమవారం) విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ప్రధానంగా మూడు అంశాలపై వంశీ నాయవాదులు, ప్రాసిక్యూటర్లు వాదనలు వినిపించారు. బ్యారక్ మార్చాలంటూ వంశీ కోర్టులో పిటిషన్ వేయగా.. కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎస్సీ, ఎస్టీ కోర్టు ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది. అలాగే గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో సీఐడీ పీటీ వారెంట్ దాఖలు చేసింది. అయితే గతంలోనే దీనిపై విచారణ జరగాల్సి ఉండగా మూడు రోజుల పాటు వంశీని పోలీసులు కస్టడీకి తీసుకున్న నేపథ్యంలో ఈ పిటిషన్‌ను సీఐడీ వెనక్కి తీసుకుంది. ఇప్పుడు తిరిగి సీఐడీ పిటిషన్ దాఖలు చేయడంతో ఈరోజు వర్చువల్‌గా వంశీని కోర్టులో హాజరుపర్చగా.. న్యాయాధికారి ఈనెల 17 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు చేశారు. అలాగే వంశీతో పాటు మరో ఇద్దరిని పోలీసులు మూడు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. అయితే విచారణలో వంశీ సరైన సమాధానాలు చెప్పలేదని, సమాధానాలు దాట మరింత సమాచారాన్ని రాబట్టేందుకు ఏ4 వీరరాజు, వంశీని మరో పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కూడా కోర్టు వాదనలు జరిగాయి. అయితే ఈ పిటిషన్‌పై నేడు లేదు రేపు కోర్టు తీర్పు ఇచ్చే అవకాశం ఉంది.

## ఏపీలో సీనియర్ ఐపీఎస్ సునీల్‌కుమార్ సస్పెన్షన్




అమరావతి :మార్చి 3:(శ్రీచక్ర) ఏపీ సీఐడీ మాజీ చీఫ్ , సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్‌కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ చేసింది. సునీల్‌కుమార్‌పై వచ్చిన అభియోగాలు, ఆరోపణలపై రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోదియా నేతృత్వంలో విచారించిన ప్రభుత్వం సునీల్‌కుమార్‌పై వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2020 నుంచి 2024 మధ్య అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారని ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించి విదేశాలకు వెళ్లినందుకు ఈ చర్యలు తీసుకుంది. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో సునీల్ కుమార్ సీఐడీ డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. ఆ సమయంలో రఘురామ కృష్ణంరాజును అరెస్టు చేశారు. విచారణ పేరిట అధికారులు తనను కొట్టారని, హత్యాయత్నానికిపాల్పడ్డారంటూ రఘురామ ఫిర్యాదు చేశారు.



## అమెరికాపై వలసల దండయాత్ర ముగిసింది: డొనాల్డ్ ట్రంప్

అమెరికా:(శ్రీచక్ర) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అక్రమ వలసదారులతోనే ముప్పు ఎక్కువ అని అన్నారు. ఈమేరకు ట్రూత్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. మనం పుతిన్ గురించి ఎక్కువ ఆందోళన చెందాల్సిన పని లేదు. మన హంతకులు, డ్రగ్స్‌మాఫియా, రేపిస్టులను దేశంలోనికి రాకుండా నిరోధించటం వల్ల తమ దేశం యూరప్‌లా మారకుండా ఉంటుందన్నారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. అధికారం చేపట్టిన తొలి నెలలోనే అక్రమ వలసలు భారీగా తగ్గించామని, 'అమెరికాపై దండయాత్ర ముగిసిందని అన్నారు. ఆయా దేశాలకు పంపేందుకు వాణిజ్య, సైనిక విమానాలను అమెరికా వినియోగిస్తోంది. అక్రమంగా వలసవెళ్లిన కొందరు భారతీయుల్ని సైనిక విమానాల్లో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే.

తాను తీసుకున్న చర్యల వల్లే అమెరికా-మెక్సికో సరిహద్దుల్లో అక్రమ వలసలు భారీగా తగ్గినట్లు ఇప్పటికే ఆయన వెల్లడించారు. ఫిబ్రవరిలో కేవలం 8,326 మంది అక్రమ వలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టుబడ్డారని ట్రంప్ తెలిపారు. జోబైడెన్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా దేశంలోకి మూడు లక్షలమంది అక్రమంగా ప్రవేశించేవారని గుర్తు చేశారు. ఈ గణాంకాలకు సంబంధించి సీబీపీ విడుదల చేసిన నివేదికలను ఉటంకించారు. దాదాపు 95 శాతం వలసలు తగ్గినట్లు వెల్లడించారు. తన పాలనలో ఎవరైనా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# సంపాదకీయం

## నేరరాజకీయాలకు ఫుల్ స్టాప్ లేనట్టేనా

దొంగకే శిక్ష వెయ్యమని దొంగకే చెబితే ఎలా ఉంటుంది..? ఆలోచించండి! కేంద్ర ప్రభుత్వం ధోరణి కూడా అచ్చం అలాగే ఉంది. న్యాయం తన పని తాను చేసుకుపోతుందని చెప్పే ప్రభుత్వం.. రాజకీయ నేతల్లో నేరస్థుల అంశం మాత్రం కోర్టులకు కాదు.. రాజకీయ నాయకులకే వదిలేయమంటోంది. వారికి ఎంత శిక్ష వేయాలన్నది వారే నిర్ణయిస్తారని చెబుతోంది. ఏంటీ విడ్డూరం అనుకుంటున్నారా..? అవును, క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నేతలు.. రాజకీయ పదవులె చేపట్టకుండా, జీవితకాలం నిషేధించడం కఠిన చర్య అవుతుందట! ఇప్పుడున్న ఆరేళ్ల నిషేధం చాలు.. దాని కంటే ఎక్కువ శిక్ష వేయాలంటే అది పార్లమెంట్‌లో ఉన్న రాజకీయ నేతలకే వదిలేయమని మోడీ ప్రభుత్వం మొహమాటం లేకుండా చెబుతోంది. భారతదేశంలో నేరాలు, రాజకీయాలు ఎంతగా ముడిపడి ఉంటాయంటే? క్లీన్ పొలిటీషియన్‌ని భూతద్దంలో పెట్టి వెతకినా కనిపెట్టడం చాలా కష్టం. ప్రస్తుతం, చట్ట సభల్లో కూర్చున్న ప్రజాప్రతినిధుల్లో నేర చరిత్ర ఉన్నోళు ఎంతమందో తెలిస్తే.. షాకవుతాం. అవినీతి, క్రిమినల్ కేసుల్లో దోషులుగా ఉన్నవాళ్లు చాలా మంది పార్లమెంట్, శాసనసభల్లో దర్జాగా కూర్చొని పాలన చేస్తున్నారు. వీళ్లందరి నేరాలూ కోర్టుల్లో రుజువైనా.. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. అధికారం చేపట్టొచ్చు.. అజమాయిషీ చేయొచ్చు. ఇది కరెక్టేనా..? కేంద్ర ప్రభుత్వం తీరు చూస్తుంటే.. "అందులో ఏమంత పాపం ఉంది..? నిరభ్యంతరంగా దోషులు రాజకీయాల్లో ఉండొచ్చని" అన్నట్లుంది. వివిధ క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం చాలా కఠినమైన చర్య అని కేంద్రం భావించింది.ప్రస్తుత చట్టాల ప్రకారం ఆరు సంవత్సరాల అనర్హత కాలం చాలని కేంద్రం, సుప్రీంకోర్టుకు తెలియజేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని.. దేశంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించాలని కోరుతూ.. న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణలో భాగంగా ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 8, సెక్షన్ 9 రాజ్యాంగ చెల్లుబాటుపై స్పందన తెలియజేయాలని కేంద్రంతో పాటు ఎన్నికల సంఘాన్ని ఈ నెల 10న సుప్రీంకోర్టు కోరింది. ఈ క్రమంలోనే కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. ఇందులో.. అనర్హత కాలాన్ని నిర్ణయించడం పూర్తిగా పార్లమెంటు పరిధిలో ఉంటుందని కేంద్రం పేర్కొంది.ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 8 (1) ప్రకారం, అనర్హత కాలం, దోషిగా తేలిన తేదీ నుండి ఆరు సంవత్సరాలు లేదా? జైలు శిక్ష విధించబడితే, విడుదల తేదీ నుండి ఆరు సంవత్సరాలు రాజకీయాల్లో పదవులు చేపట్టకుండా నిషేధం ఉంది. ఇక, సెక్షన్ 9 ప్రకారం, అవినీతి లేదా దేశ ద్రోహం కారణంగా తొలగించిన ప్రభుత్వ ఉద్యోగులను తొలగింపు తేదీ నుండి ఐదు సంవత్సరాల కాలానికి అనర్హులుగా ప్రకటిస్తారు. అయితే, ఈ రెండు సందర్భాలలోనూ అనర్హత కాలం జీవితాంతం ఉండాలని న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ కోరారు. అయితే, కేంద్రం సమర్పించిన న్యాయ సమీక్ష అఫిడవిట్‌లో.. శిక్షల ప్రభావాన్ని నిర్ధిష్ట కాలానికి పరిమితం చేయడం రాజ్యాంగ విరుద్ధం కాదనీ.. ఇది ఇప్పటికే ఉన్న చట్టం ప్రకారం సబబేనని కేంద్రం పేర్కొంది.ఇక, పిటిషనర్ లేవనెత్తిన అంశాలు.. విపరీత పరిణామాలకు దారి తీస్తాయనీ.. నిజానికి, దీనిపై చివరి నిర్ణయం తీసుకోవడం పార్లమెంటు శాసన విధానం పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, పార్లమెంట్ న్యాయ సమీక్షలో, సుప్రీంకోర్టు చట్టాలను రాజ్యాంగ విరుద్ధమైనవిగా కొట్టివేయొచ్చనీ.. కానీ, పిటిషనర్ కోరిన జీవితకాల నిషేధం సబబు కాదనీ కేంద్రం వాదించింది. దీనితో, ఈ అంశం న్యాయ వ్యవస్థకు సంబంధం లేదని పరోక్షంగా తేల్చిచెప్పింది కేంద్రం.ఇక, ప్రస్తుత చట్టాలు రాజ్యాంగపరంగా బలమైనవనీ.. అదనపు అధికార ప్రతినిధ్యం ఏమంత దుర్మార్గం కాదనీ కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది. అలాగే, దేశ రాజ్యాంగం.. ఇలాంటి అనర్హతలను నియంత్రించే మరిన్ని చట్టాలను రూపొందించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించినట్లు పేర్కొంది. ఇందులో భాగంగా? అనర్హతకు కారణాలు, అనర్హత వ్యవధిని నిర్ణయించే అధికారం పార్లమెంటుకు ఉందని తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభలు, శాసన మండలి సభ్యత్వానికి అనర్హతలను వివరించే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 102, 191లను ఉటంకిస్తూ కేంద్రం తన అఫిడవిట్‌లో ఈ వాదనలు చేసింది.అయితే, ఏప్రిల్ 2013లో, సుప్రీంకోర్టు కనీసం రెండేళ్ల జైలు శిక్ష విధించబడిన ఎంపీలు, ఎమ్మెల్యేలను మూడు నెలల అప్పీల్ చేసుకునే అవకాశం లేకుండా వెంటనే సభ నుండి అనర్హులుగా ప్రకటిస్తామని తీర్పు చెప్పింది. కాగా.. నాడు, కేంద్రంలో ఉన్న యుపిఎ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చడానికి ఒక ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రకారం ఒక రాజకీయ నాయకుడు క్రిమినల్ కేసులో దోషిగా తేలితే ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తారు.

# భారత స్టాక్ మార్కెట్ కు ఏమైంది

ముంబై,, మార్చి 3,(శ్రీచక్ర)భారత స్టాక్ మార్కెట్ పతనం గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత స్టాక్ మార్కెట్ 28 సంవత్సరాలలో అతిపెద్ద పతనాన్ని చూస్తోంది. పంచక్ 5 రోజులు అయినప్పటికీ, స్టాక్ మార్కెట్ గత 5 నెలలుగా ఈ పంచక్‌ను ఎదుర్కొంటోంది. గత 5 నెలల్లో బీఎస్‌ఈ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.91.13 లక్షల కోట్లు కోల్పోయింది. అంటే గత 5 నెలల్లో మార్కెట్ నుండి రూ. 91 లక్షల కోట్ల నిధులు తుడిచి పెట్టుకుపోయాయి అమ్మకాలు ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిఎస్ఇ స్మాల్-క్యాప్ ఇండెక్స్ 3.40 శాతానికి పైగా పడిపోయింది. బిఎస్ఇ మిడ్-క్యాప్ ఇండెక్స్ దాదాపు 3 శాతం క్షీణించింది. పతంజలి ఫుడ్స్, గ్రాన్యూల్స్ ఇండియా, ఆదిత్య బిర్లా రియల్ ఎస్టేట్, దీపక్ ఫెర్టిలైజర్స్, రెడింగ్టన్ వంటి స్టాక్స్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, ఐఇఎ ఇండస్ట్రీస్, స్టార్ హెల్త్ & అలైడ్ ఇన్సూరెన్స్, పాలీక్యాబ్ ఇండియా, ఎఇచి, ఫీఫీ కేబుల్, కోల్ ఇండియా వంటి స్టాక్‌లలో బలమైన కొనుగోళ్లు కనిపించాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు, 81 బిఎస్ఇ-లిస్టెడ్ స్టాక్‌లు అప్పర్ సర్క్యూట్‌ను తాకగా, 460 స్టాక్‌లు లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. ఇదే కాలంలో, 46 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకోగా, 817 స్టాక్‌లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.స్టాక్ మార్కెట్లో ఈ గందరగోళం గత ఏడాది అక్టోబర్ నెల నుండి కొనసాగుతున్నప్పటికీ, ఫిబ్రవరి నెల స్టాక్ మార్కెట్‌కు మృత్యుఘోషగా మారింది. ఫిబ్రవరి నెలలోనే దాదాపు రూ.41 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. జనవరి 31న బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,24,02,091.54 లక్షల కోట్లు. ఫిబ్రవరి నెల 28 రోజుల్లో మధ్యాహ్నం 1.15 గంటల వరకు రూ.40,80,682.02 కోట్ల నష్టం వాటిల్లింది.గణాంకాలను పరిశీలిస్తే, జనవరి నెలలో రూ.17,93,014.9 లక్షల కోట్ల నష్టం సంభవించింది. డిసెంబర్‌లో పెట్టుబడిదారులు రూ.4,73,543.92 లక్షల కోట్లు నష్టపోయారు. నవంబర్ గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు దాదాపు రూ.1,97,220.44 లక్షల కోట్ల లాభం ఆర్జించిన ఏకైక నెల ఇదే. ఫిబ్రవరి తర్వాత అత్యంత దారుణమైన నెల అక్టోబర్. అక్టోబర్‌లో బిఎస్ఇ మార్కెట్




క్యాప్ రూ.29,63,707.23 లక్షల కోట్లు తగ్గింది. 1996 తర్వాత వరుసగా 5 నెలలు మార్కెట్ క్షీణతను చూడటం ఇదే మొదటిసారి. గతంలో, 1996 సంవత్సరంలో మార్కెట్‌లో ఇటువంటి పరిస్థితి కనిపించింది. అక్టోబర్ నెల నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. డేటా ప్రకారం, సెన్సెక్స్ 4,910.72 పాయింట్లు, అంటే 5.82 శాతం క్షీణించింది. నిఫ్టీ 1,605.5 అంటే 6.22 క్షీణించింది. నవంబర్ నెలలో సెన్సెక్స్ 0.52 శాతం అంటే 413.73 పాయింట్లు పెరిగింది. మరోవైపు, నిఫ్టీ 0.31 శాతం అంటే 74.25 పాయింట్లు క్షీణించింది. డిసెంబర్ నెలలో సెన్సెక్స్ 1,663.78 పాయింట్లు లేదా 2.08 శాతం పడిపోయింది. నిఫ్టీ 486.3 పాయింట్లు అంటే 2.01 శాతం క్షీణించింది. జనవరి నెలలో క్షీణత కాలం కనిపించింది. సెన్సెక్స్ 638.44 పాయింట్లు (0.82 శాతం) క్షీణించగా, నిఫ్టీ 136.4 పాయింట్లు (0.58 శాతం) క్షీణించింది.నిజానికి, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించిన జీడీపీ గణాంకాలు ఈ సాయంత్రం విడుదల కానున్నాయి. ఈ త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేగం పుంజుకోగలదని పెట్టుబడిదారులు విశ్వసిస్తున్నారు. కానీ ఆర్థిక వృద్ధి మందగించడం, ఆదాయాలు బలహీనంగా ఉండటం, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. సెప్టెంబర్ చివరిలో నమోదైన రికార్డు స్థాయి నుండి మార్కెట్ 14 శాతం పడిపోయింది.భారత స్టాక్ మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు జరిపారు. 2025లో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు రూ.1,13,721 కోట్ల విలువైన భారతీయ స్టాక్‌లను విక్రయించారని ఔఆఆ డేటా చూపిస్తుంది. 5 నెలల్లో విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుండి దాదాపు 3.11 లక్షల కోట్ల రూపాయలను ఉపసంహరించుకున్నారు. ఫిబ్రవరిలో, ఎఫ్ఐఐలు రూ.47,349 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విక్రయించగా, డిఐఐలు రూ.52,544 కోట్ల విలువైన నికర కొనుగోళ్లు చేశారు. అంతేకాకుండా ఆసియా మార్కెట్లు కూడా క్షీణతను చూశాయి. ఓూఅఎ ఆసియా మాజీ జపాన్ సూచీ 1.21 శాతం పడిపోయింది. వాల్ స్ట్రీట్‌లో ఎన్విడియా బలహీన ఫలితాల తర్వాత ఈ క్షీణత వచ్చింది. మాగ్నిఫిసెంట్ సెవెన్ మెగా-క్యాప్ కంపెనీలతో సహా ఎన్విడియా ఆదాయ నివేదిక తర్వాత ంఎ స్టాక్‌లు కూడా అమ్ముడయ్యాయి. ఈ కథనం రాసే సమయానికి, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 3.2 శాతం పడిపోయింది. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, టెక్ మహీంద్రా, ఎంఫసిస్ అత్యధికంగా 4.5 శాతం వరకు నష్టపోయాయి.ఇది కాకుండా, అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను పెంచే నిర్ణయం కారణంగా మార్కెట్లో అనిశ్చితి నెలకొంది. కెనడా, మెక్సికో నుండి దిగుమతులపై 25 శాతం సుంకాన్ని డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. ఇది మార్చి 4 నుండి అమల్లోకి వస్తుంది. దీంతోపాటు, ట్రంప్ చైనా వస్తువులపై 10 శాతం సుంకం విధించారు. యూరోపియన్ యూనియన్ నుండి వచ్చే సరుకులపై 25 శాతం సుంకం విధిస్తానని హామీ ఇచ్చారు. దీని కారణంగా మార్కెట్‌పై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది.భారత స్టాక్ మార్కెట్ పతనంలో చైనా పాత్ర కూడా ముఖ్యమైనది. గత నెలలో తీవ్ర క్షీణత తర్వాత చైనా మార్కెట్లో పెట్టుబడులు పుంజుకున్నాయని బోఫా సెక్యూరిటీస్ తెలిపింది. కాగా, భారత మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారుల పెట్టుబడులు రెండేళ్ల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. అక్టోబర్ 2024 నుండి, భారతదేశ మార్కెట్ క్యాప్ 1 ట్రిలియన్ డాలర్లు తగ్గింది. అయితే చైనా మార్కెట్ క్యాప్ 2 ట్రిలియన్ డాలర్లు పెరిగింది. నిఫ్టీలో 1.55 శాతం క్షీణతకు భిన్నంగా, చైనా హ్యాంగ్ సెంగ్ సూచీ కేవలం ఒక నెలలోనే 18.7 శాతం పెరిగింది. మార్కెట్ ప్రస్తుతం దిద్దుబాటు స్థితిలో ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కాబట్టి ఏదైనా కొత్త పెట్టుబడి పెట్టే ముందు, కంపెనీ ప్రాథమికాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, మీ నిపుణుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే పెట్టుబడి పెట్టండి.

# ఎఫ్ టీఎల్ నిర్ధారణ కోసం కమిటీ

హైదరాబాద్, మార్చి 3,(శ్రీచక్ర) చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పడిన హైడ్రా.. అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా మారింది. అయితే.. హైడ్రాను బూచిలా చూపి.. కొంత మంది కొత్త దందాలు మొదలుపెట్టారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు ఎఫ్టీఎల్ విషయంలో అయోమయం నెలకొనగా.. దాన్నే ఆసరాగా చేసుకుని అమాయకులను మరింత భయపెట్టి అందినకాడికి దండుకుంటున్నారు. అమీన్‌పూర్ చెరువు ఎఫ్టీఎల్ సరిహద్దుల నిర్ధారణ పేరుతో జరుగుతున్న దందాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ పేరుతో.. కొంతమంది దందాలకు పాల్పడుతున్నారని.. రసీదులు, వాట్సాప్ మెస్సెజ్‌ల ఆధారాలతో సహా స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన రంగనాథ్.. సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పెద్ద చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారణపై హైడ్రా చేస్తున్న కసరత్తును ఆసరాగా తీసుకుని.. ఎవరైనా దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.నీట మునిగిన లే ఔట్ ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దందాలకు పాల్పడుతున్న వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని బాధితులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. అలాంటి వారిపై హైడ్రా నుంచి కూడా కేసులు పెట్టాలని అధికారులను రంగనాథ్ ఆదేశించారు. అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని రంగనాథ్ స్పష్టం చేశారు.దాదాపు 95 ఎకరాలుండే చెరువు.. 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయంపై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని రంగనాథ్ తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందని పేర్కొన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్టీఎల్ నిర్ధారించనున్నట్లు రంగనాథ్ తెలిపారు.అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. దాదాపు 95 ఎకరాలుండే చెరువు 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయమై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని... ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తి చేస్తామని కమిషనర్ చెప్పారు.జేఎన్‌టీయూ, ఐఐటీ కళాశాలలకు చెందిన వారి భాగస్వామ్యంతో ఒక కమిటీని వేసి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుందన్నారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. నిష్పక్షపాతంగా... ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్( ఫుల్ ట్యాంక్ లెవెల్) నిర్ధారణ జరుగుతుందని.. అప్పటి వరకూ ఓపిక పట్టాలని సూచించారు.నీట మునిగిన లే ఔట్ల ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల – జేఏసీలో సభ్యులు కావాలంటే రూ. వేయి చెల్లించాలని.. తర్వాత గజానికి రూ. 500లు చొప్పున చెల్లిస్తే ప్రభుత్వ శాఖలలో సర్దుబాట్లు చేయాల్సి ఉంటుందని చెబుతూ వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల – జేఏసీ ఛైర్మెన్ గా పరిచయం చేసుకుంటూ.. ఏకంగా ఒక రసీదు పుస్తకాన్ని ప్రచురించి.. చిరునామా(నండూరి) సత్యనారాయణ ఈ దందాలకు పాల్పడుతున్నారని బాధితులు వాపోయారు.జేఎన్‌టీయూ, ఐఐటీ కాలేజీలకు చెందిన వారి భాగస్వామ్యంతో జరుగుతుందని రంగనాథ్ తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పుకొచ్చారు. నిష్పక్షపాతంగా ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అమీన్‌పూర్ చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారణ జరుగుతుందని.. అప్పటి వరకూ ఓపిక పట్టాలని స్థానికులకు రంగనాథ్ సూచించారు.

# ఏడాది తర్వాత మల్టీ స్పెషాల్టీ సేవలు

వరంగల్ , మార్చి 3, (న్యూస్ పల్స్)వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా.. ఈ జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో హాస్పిటల్ భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. అయితే ఆసుపత్రిలో వైద్య సేవలు మరో ఏడాది తరువాతే అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఇంకా పనులు కొనసాగుతుండటం, నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధుల విడుదలలో జాప్యం కారణంగా వైద్య సేవలు అందుబాటులోకి రావటానికి మరింత సమయం పట్టే ఛాన్సుందిగత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 జూన్‌లో 24 అంతస్తులతో ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. మొదట రూపొందించిన ప్రతిపాదనలను సవరిస్తూ మరింత విస్తరిస్తూ రేవంత్ సర్కార్ పనులు చేపట్టింది. హాస్పిటల్ నిర్మాణ వ్యయాన్ని గత ప్రభుత్వం పెంచి చూపిందన్న కారణంతో ప్రస్తుత ప్రభుత్వం ఇటీవల విచారణ చేపట్టింది. అయితే ఉన్నతాధికారులు ఇప్పటికే రెండు సార్లు వచ్చి హాస్పిటల్ నిర్మాణం పరిశీలించడంతోపాటు, అక్కడే ఉన్నత స్థాయి సమీక్ష కూడా నిర్వహించారు. హాస్పిటల్ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం రూ.1,116 కోట్లను భవన నిర్మాణం, సర్వీసులు, మెడికల్ ఎక్యూప్‌మెంట్, ఇతర పనులకు నిధులను కేటాయించింది. 24 అంతస్తుల బిల్డింగ్‌కు గాను పన్నెండింటిలో 35 వైద్య విభాగాల ఓపీ, ఐపీ సేవల కోసం 2208 బెడ్లు, 500 మంది డాక్టర్లు, 1000 మంది స్టాఫ్ నర్సులు, మరో 1000 మంది పారా మెడికల్ వైద్య సిబ్బంది సేవలందించేలా ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధమయ్యారు. గతేడాదిగా అంతకు ముందున్న వేగం హాస్పిటల్ నిర్మాణంలో కనిపించడం లేదని తేలింది. ప్రస్తుతం 24 అంతస్తుల భవన నిర్మాణం పూర్తవ్వగా, లోపల ఎమెర్జన్సీ సర్వీసులు, 12 అంతస్తుల్లోని బెడ్లకు ఆక్సిజన్, ఫైర్, సెంట్రల్ ఏసీ లైన్, కరెంట్, నీటిపైప్‌ల కనెక్షన్, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం స్పెషల్ బంకర్లు, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నారు. ఇవి పూర్తి కావటానికి మరో ఏడాది సమయం పడుతుందని ఆ తర్వాతే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు.

# కాసులు కురిపిస్తున్న ఫ్యాన్సీ నెంబర్లు

హైదరాబాద్, మార్చి 3, (శ్రీచక్ర))రంగారెడ్డి జిల్లా ఆర్టీఏకు ఒక్కరోజే 37 లక్షలకుపైగా ఆదాయం వచ్చింది. టీజీ 07 పి 9999 రిజిస్ట్రేషన్ నెంబర్‌కు 9 లక్షల 87 వేల అత్యధిక ధరకు పలికింది. ఫిలిం స్టార్లు, డబ్బున్న బడ వ్యాపారులు, పెద్ద పెద్ద కంపెనీలు ఫ్యాన్సీ నెంబర్లను ఇష్టపడటం మనం చూస్తుంటాం. ఇప్పుడు ఫ్యాన్సీ నెంబర్ల కోసం మధ్య తరగతి వాళ్లు కూడా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు.తమ వాహనాలకు ఫ్యాన్సీ నెంబర్లు ఉంటే రీసెల్లో కూడా మంచి ధర వస్తుందని ఆలోచన చేస్తుంటారు.మణికొండలోని రంగారెడ్డి జిల్లా ఆర్టీఏ ఆఫీస్‌కు ఒక్కరోజులోనే 37 లక్షల 29,690 రూపాయల ఆదాయం వచ్చింది. అది కూడా ఫ్యాన్సీ నెంబర్ల వేలం ద్వారా. స్వతహాగా ఫ్యాన్సీ నెంబర్ల కోసం జనం ఎగబడుతూ ఉంటారు. సెంటిమెంట్, జాతకరీత్యా, పేరు బలంతో ,సంఖ్యాబలంతో తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లు తమకు కావాల్సిన సిరీస్‌లో తీసుకోవడం సాధారణంగా చూస్తూ ఉంటాం. అయితే ఆ నెంబర్లు ఫ్యాన్సీగా ఉంటే వాటికి అత్యధిక డిమాండ్ ఉంటుంది. కేవలం వాహనాలకే కాదు మొబైల్ నెంబర్లలో కూడా ఫాన్సీ నెంబర్ల కోసం ఎక్కువ డబ్బు చెల్లించి కొనుగోలు చేస్తుంటారు. అయితే మణికొండ లో ఉన్న రంగారెడ్డి జిల్లా ఆర్టీఏ ఆఫీస్ కి రోజు నిర్వహించిన ఫ్యాన్సీ నెంబర్లు వేలంపాట లో అంత ధనం వచ్చి పడిందిఅయితే టీజీ 07 పి 9999 నెంబర్ నీ ముప్ప ప్రాజెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ కొనుగోలు చేసింది. వేలంలో పాల్గొన్న ఈ సంస్థ ఆ నెంబర్ కి ఏకంగా 9,86,999 రూపాయలను వేలంలో పాడి సొంతం చేసుకుంది. ఆ తర్వాత క్రమంలో టీజీ 07 ఆర్ 0009 అనే నెంబర్ నీ కే ఎల్ ఎస్ ఆర్‌న్ప్రాటెక్ లిమిటెడ్ అనే సంస్థ 7.50 లక్షలకు వేలంపాటిలో దక్కించుకుంది. ఇది మాత్రమే కాదు మొత్తం మణికొండలో 106 మంది ఫాన్సీ నెంబర్ల వేలం పాటలో పాల్గొన్నారు. ఈ ఫాన్సీ నెంబర్ లు కొంతమందికి సెంటిమెంట్ అయితే మని కొంత మందికి హోదా కోసం కొనుగోలు చేస్తుంటారు.

# ప్రజల చేతిలోనే ఆరువేల కోట్లు

ముంబై,, మార్చి 3, (న్యూస్ పల్స్)నకిలీ కరెన్సీ, అసాంఘిక శక్తుల చేతుల్లో భారీగా నగదు నేపథ్యంలో కేంద్రం 2000 రూ.500, రూ.1000 నోట్లు రద్దు చేసింది. వాటి స్థానంలో కొత్తగా రూ.2 వేల నోట్లు ముద్రించింది. అయితే ఈ నోట్లు కూడా అక్రమాలకు కారణం అవుతుండడం, బ్లాక్ చేస్తుండడంతో 2023, మే 19న రూ.2 వేల నోట్లు ఉప సంహరించుకుంటున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నోట్లు ఉన్నవారు బ్యాంకులో డిపాజిట్ చేయాలని తెలిపింది. ఆర్‌బీఐ లెక్కల ప్రకారం ఇప్పటికీ రూ.2 వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2,000 నోట్లలో 98.18% (అంటే దాదాపు రూ. 3.49 లక్షల కోట్లు) బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి వచ్చాయి. అయితే, ఇంకా ప్రజల వద్ద రూ. 6,471 కోట్ల విలువైన రూ. 2 వేల నోట్లు ఉన్నాయని ఆర్‌బీఐ తెలిపింది.మొత్తం విలువ (మే 19, 2023 నాటికి): రూ. 3.56 లక్షల కోట్లుతిరిగి వచ్చిన విలువ (మార్చి 1, 2025 నాటికి): రూ. 3.49 లక్షల కోట్లు (98.18%)ప్రజల వద్ద మిగిలిన విలువ: రూ. 6,471 కోట్లుఈ రూ. 2 వేల నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీగా (లీగల్ టెండర్) కొనసాగుతున్నాయి. అంటే, వీటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చు లేదా బ్యాంకుల్లో జమ చేయవచ్చు. ప్రజలు ఈ నోట్లను ఆర్‌బీఐ 19 ఇష్యూ ఆఫీసులలో జమ చేయవచ్చు లేదా ఇండియా పోస్ట్ ద్వారా ఆర్‌బీఐ ఆఫీసులకు పంపి తమ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయించుకోవచ్చు.రూ.2 వేల నోట్లు ఉప సంహరణ తర్వాత నోట్ల మార్పిడి లేదా డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం కల్పించింది. తర్వాత అక్టోబర్ 7 వరకు గడవు పొడిగించింది.

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మార్చి 03 (శ్రీచక్ర): జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం అని తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్యా, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని తెలిపారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని కలెక్టర్ కోరారు..గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు "ఆడపిల్లను రక్షిద్దాం – ఆడపిల్లను చదివిద్దాం" అనే నినాదంతో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై జిల్లా కలెక్టర్ సంతకం చేసి, కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు.. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా అధికారులు కూడా సంతకాలు చేశారు..

# సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి: నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, మార్చి, 3 (శ్రీచక్ర): నగర పరిధిలో వివిధ కాలనీలకు సంబంధించి వచ్చే వినతులను సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని, ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దుకాణదారుడిదే బాధ్యత

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, మార్చి 3 (శ్రీచక్ర): నగరంలో దుకాణాల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే సంబంధిత వ్యాపారస్తుడిదే బాధ్యత అని, వారిపై కఠిన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు హెచ్చరించారు. సోమవారం తెల్లవారుజామునే ఆయన పాతబస్తీ, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణాల వద్ద అపరిశుభ్రంగా ఉండటం వల్ల అనారోగ్యం పాలవుతారని, కావున ప్రతి వ్యాపారస్తుడు తమ దుకాణం వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి దుకాణం వద్ద తప్పనిసరిగా చెత్తకుండీలు ఉండాలని, రహదారులపై చెత్తచెదారం ఉండరాదని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా ఏపీ బడ్జెట్




శ్రీకాకుళంకూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం జరిగిందని, సంక్షేమము, అభివృద్ధి హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చి విధంగా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా బడ్జెట్ ఉందని అన్నారు. శ్రీకాకుళం పట్టణంలోని 80 ఫీట్ రోడ్లో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాదారపు వెంకటేశ్ సింతు, సుధాకర్, అంపోలు మూర్తి, చిట్టి నాగభూషణం, ప్రధాన విజయారాం మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని పూర్తిగా దిగజార్చి క్లిష్ట పరిస్థి తుల్లో రాష్ట్రాన్ని తిరిగి సంక్షేమ రాష్ట్రంగా తీసుకువచ్చేందుకు తీర్చిదిద్దే బడ్జెట్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి ప్రత్యేక అభినందనలు తెలుపు తెలుపుతు న్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా2014 –2019వ సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మూలధనాన్ని 59 శాతం ఖర్చు చేస్తే 2019 నుంచి 2024 వరకు వైకాపా ప్రభుత్వం 22 శాతం మాత్రమే ఖర్చు పెట్టిందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మూలధనం 60%కి తగ్గిందన్నారు. ఎన్టీఆర్ భరోసా కు 27,518 కోట్లు, తల్లికి వందనం 9,407 కోట్లు, అన్నదాత సుఖీభవకు 6300 కోట్లు, పోలవరం కు 6705 కోట్లు కేటాయించారని. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు వృద్ధాప్య పింఛన్లు, 4000, దివ్యాంగులకు 15000 పెంచి వారికి ఆదుకుంటున్నారని అన్నారు. వైద్య రంగానికి, మహిళా సంక్షేమానికి, విద్య రంగానికి, వ్యవసాయ రంగానికి ఇలా అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించారని తెలిపారు. బీసీ సంక్షేమానికి 47,456 కోట్లు, ఎస్సి సంక్షేమానికి 20,281 కోట్లు, ఎస్టి సంక్షేమానికి 8,159 కోట్లు ఇలా అన్ని కులాల సంక్షేమానికి పూర్తిస్థాయిలో విధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 100 విశ్వవిద్యాలయంలో మన రాష్ట్రానికి చెందిన విశ్వవిద్యాలయం టాప్ విశ్వవిద్యాలయంలో నిలవడం గొప్ప విషయం అని దీనిబట్టి విద్యపై ఎంత ప్రాధాన్యత ఇస్తారు తెలుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు రమణ మాదిగ, కొమనాపల్లి రామరాజు, వెంకన్న యాదవ్, అందవరపు సంతోష్ కుమార్,కొయ్యన జగదీష్, సిమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో నాటుసారాను సమూలంగా నిర్మూలించాలి

## నాటుసారా తయారీపై టోల్ ఫ్రీ నెం : 14405 కు కాల్ చేసి సమాచారమివ్వండి

## నవోదయం 2.0 పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, మార్చి 03 (శ్రీచక్ర): కర్నూలు జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే.. నవోదయం 2.0 కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో.. సమూలంగా నాటుసారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో జిల్లా ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించింద న్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే.. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే.. టోల్ ఫ్రీ నెం : 14405 కు కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ వెంకట నారాయణమ్మ, జిల్లా ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, ఎస్ ఐ ఇంద్రకరణ్ తేజ, హెడ్ కానిస్టేబుల్ సాయి బాబా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# మహిళలందరూ ఆత్మ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం: ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవడంలో మహిళలే స్వయంగా ఆత్మ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మహిళాలోకానికి పిలుపునిచ్చారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఆరు నుంచి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థినులకు ఆత్మ రక్షణ నైపుణ్యాలను నేర్పించే అనంత ఆత్మరక్షణ కార్యక్రమాన్ని సోమవారం నగరంలోని విద్యుత్ నగర్ లో ఉన్న శ్రీకృష్ణదేవరాయ మున్సిపల్ హైస్కూల్లో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.×– ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేవలం విద్యార్థులకే కాకుండా మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినుల తల్లులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ఆత్మరక్షణ, మానసిక ధైర్యం తదితర అంశాలపై విద్యార్థులకు, యువతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 495 ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి చదువుతున్న 45,640 మంది విద్యార్థులకు 20 సెషన్లలో ఈ నైపుణ్యాలను నేర్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు ఈ నైపుణ్యాలు నేర్చుకోవాలని ఈ కార్యక్రమం తర్వాత కూడా వారు నిత్యం విద్యార్థినులకు ఈ మెలకువలను బోధించాలని పిలుపునిచ్చారు. అవసరమైన మేరకు ఇంకా ప్రతి మహిళ ఆత్మ రక్షణ మెలకువలను నేర్చుకునేలాగా కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు అవసరమయ్యే నిధులను కూడా మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆడది అబల కాదు సబల అని నిరూపి ంచేలాగా అనంత మహిళా శక్తి ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్చుకో వాల న్నారు.– సమగ్ర శిక్ష ఏపీసి శైలజ మాట్లాడుతూ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మామ ాలు విద్యతోఏ ాటు ఆత్మ రక్షణ విద్య కూడా సమాజంలో విద్యా ర్థులకు అవస ్రమని పేర్కొన్నారు. విద్యార్థుల పరీక్షల సన్నద్ధతకు ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా సజావుగా కార్యక్రమాలను పూర్తిచేసేలా ఇన్స్ట్రక్టర్లతో ప్రధానో పాధ్యాయులు సహకరించి కార్య క్రమం విజయవంతం అయ్యేలా చూడాలని ఏపీసి జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం అనం తపురం తహసిల్దార్ హరికుమార్, ఎంఈఓ వెంకట స్వామి తది తరులు మాట్లాడారు.– ఈ కార్య క్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో గోపాలకృష్ణ, ఏఎమ్ఓ చంద్రశ ేఖర్ రెడ్డి, గురువుని కృష్ణ, నారాయ ణస్వామి, పాఠశాల హెచ్ఎం శామ్సన్ కుమార్, శిక్షణ నిర్వా ాకులు మురళి, రవి, స్వరాజ ్యలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భానుజా తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ, నియంత్రణకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకునేలా పశు పోషకులకు అవగాహన కల్పించండి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు మార్చి 03 (శ్రీచక్ర): పశువులకు గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ, నియంత్రణకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకునేలా పశు పోషకులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో "జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకము" వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల ఒకటో తారీకు నుండి 30 వ తారీకు వరకు "జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకము" లో భాగంగా గాలికుంటు, బ్రూసెల్లోసిన్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల వల్లన కలిగే లాభాలను గురించి, నివారణ మరియు నియంత్రణ గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరంగా తెలియజేసి పశువులు వ్యాధి బారిన పడకుండా చూడాలని పశుసంవర్ధక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. జి.శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.

# చికెన్ మేళాకు ఎగబడ్డ జనం

## పోటీపడి చికెన్ వంటకాల ఆరగింపు




రాజమండ్రి,మార్చి3: బర్డ్ ఫ్లూ నేపథ్యంలో ప్రజల్లో అపోహలను తొలగించేందుకు రాజమండ్రిలో చికెన్ మేళాకు అనుహ్య స్పందన లభించింది. చికెన్ వంటకాలను తినడానికి నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. మేళాలో వివిధ రకాల చికెన్ వంటకాలను ఏర్పాటు చేశారు. చికెన్ వంటకాలను ఆరగించడానికి నాన్ వెజ్ ప్రియులు ఎగబడ్డారు. చికెన్ హోల్ సేల్ అండ్ రిటైల్ వర్తక సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రి ఆజాద్ చౌక్ సెంటర్లో ఈ చికెన్ మేళాను ఏర్పాటు చేశారు. చికెన్ 100 డిగ్రీల వేడిలో ఉడికించి తినడం వల్ల బర్డ్ ఫ్లూ మనిషికి వచ్చే అవకాశం లేదని తెలియజెప్పడానికి ఈ మేళా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్, గుడ్డు అమ్మకాలపై తీవ్ర ప్రభావం చూపిందని నిర్వాహకులు ఆవేదన చెందారు. పౌల్ట్రీ రంగానికి అపార నష్టం వాటిల్లిందని అన్నారు. చికెన్ మేళాకు అనూహ్యస్పందన రావడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా తెలుగు రాష్టాల్లో్ర చికెన్ అమ్మకాలు పడిపోయాయి. బర్డ్ ఫ్లూ కారణంగా చాలామంది చికెన్ చినడం మానేశారు. అయితే ప్రజలు ప్రస్తుతం కోడి మాంసం, గుడ్లు ఎలాంటి సందేహం లేకుండా తినొచ్చని అధికారులు చెబుతున్నారు. వైరస్ 75 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద చనిపోతోందని.. ఇంట్లో గుడ్లు, మాంసాన్ని 100 సెంటిగ్రేడ్ వరకు ఉడికిస్తాం కాబట్టి తినటంతో ఎలాంటి సందేహం లేదని అధికారులు వివరిస్తున్నారు. ఇటీవల గుంటూరులోనూ చికెన్ మేళాకు ప్రజలు ఎగబడ్డారు. హైదరాబాద్లోనూ ఇదే పరిస్థతి . చికెన్ తినడం వల్ల బర్డ్ఫ్లూ రాదని పౌల్ట్రీ యజమానులు పేర్కొన్నారు.

శ్రీచక్ర



# రేషన్ లబ్ధిదారులకు మెరుగైన సర్వీస్ లను అందజేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.





భీమవరం మార్చి 3( శ్రీ చక్ర )సోమవారం భీమవరం మండలం చినమిరం గ్రామంలో 62 నెంబరు రేషను షాపును జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. షాపులో ఉన్న సరుకులు ప్రకారం స్టాకు రిజిస్టరును, కార్డు దారులకు పంపిణీ చేసే రికార్డులను పరిశీలించారు. ఎండియు వాహనముపై సరుకులు వివరాలు రేట్లు పట్టికను పరిశీలించారు. ఈ సంధర్భంగా పలువురు కార్డుదారులు ఇంటి వద్దకు వెళ్ళి మాట్లాడారు. పంపిణీ తీరుపై ఆరా తీసి, ఏఏ సరుకులు ఎంత మేర ఇస్తున్నారు కార్డులో ఎంతమంది సభ్యుల ఉన్నారు ప్రతి నెల క్రమం తప్పకుండా రేషన్ సరుకులు తీసుకుంటున్నారా అడిగి తెలుసుకున్నారు. ఇచ్చే ధరలు, పంపిణీపై కార్డు దారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంపిణీ విధానంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ షాపులో ఉన్న స్టాకు పంపిణీ చేసిన సరుకులు వివరములు రికార్డును ప్రకారం ఖచ్చితంగా ఉండాలన్నారు. నిరుపేద ప్రజలకు అందించే నిత్యవసర సరుకులు ఏటువంటి పొరపాట్లు జరగకూడదన్నారు. క్రమం తప్పకుండా రేషన్ షాపులు, ఎండియు వాహనం సరుకులు పంపిణీపై పర్యవేక్షణ చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంలో సివిల్ సప్లై రెవిన్యూ ఇన్స్పెక్టరు ఏ.సురేష్, వీఆర్వో శ్రీనివాసు,సిబ్బంది, తదితరులు ఉన్నారు....

# పదివేల మంది రైతులకు గుర్తింపు సంఖ్య నమోదు

## కాజులూరు వ్యవసాయ అధికారి అశోక్




కాజులూరు, మార్చి 3(శ్రీచక్ర)ప్రభుత్వ ఆదేశాలు మేరకు కాజులూరు మండలంలో 10,వేల మంది రైతులకు"రైతు గుర్తింపు సంఖ్య నమోదు" పూర్తి చేయడం జరిగిందని కాజులూరు వ్యవసాయ అధికారి వి.అశోక్ తెలియజేశారు.ఈమేరకు ఆయన ఆదివారం ఈవిషయాన్ని తెలిపారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు మేరకు సొంత భూమి కలిగిన ప్రతి రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకుని ఆయా ప్రభుత్వాల ద్వారా వచ్చే అన్ని రకాల సేవలను పొందాలని అశోక్ కోరారు. మండలంలో ఇప్పటివరకు 10వేల మంది రైతులు తమ గుర్తింపు సంఖ్య పొందారని, అయితే ఇంకా సుమారు 3500 మంది రైతులు ఇంకా నమోదు చేసుకోవాల్సి ఉందని ఆయన తెలిపారు. వీరు తమ భూమి ఉన్న గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రాన్ని నేరుగా కాని లేదా ఫోన్లో గాని సంప్రదించినట్లు అయితే వెంటనే గుర్తింపు సంఖ్య కేటాయించ బడుతుందని ఎఓ అశోక్ ఈసందర్భంగా తెలియజేశారు.మిగిలిన రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ద్వారా అందజేసే పలురకాల సేవలు పొందాలని అశోక్ సూచించారు.

# క్రీడల గురించి రాజకీయ నాయకులు తక్కువ మాట్లాడాలి : కేసీ త్యాగి







టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పై మాజీ స్పోర్ట్స్ జర్నలిస్టు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షామా మహ్మద్ చేసిన బాడీ షేమింగ్ కామెంట్స్‌పై తీవ్ర దుమారం రేగుతోంది. రోహిత్ శర్మ ఫ్యాన్స్, క్రికెట్ ప్రేమికులు, బీజేపీ నాయకులు షామా వ్యా?ఖ్యలను తప్పుపడుతున్నారు. రోహిత్ శర్మ ప్రపంచ స్థాయి ఆటగాడని, ఆయన గురించి బాడీ షేమింగ్ చేయడం, క్రికెట్‌లో ఆయన సాధించిన ఘనతలను తక్కువ చేసి మాట్లాడటం సరైనదిగా కాదని అంటున్నారు.తాజాగా జేడీయూకు చెందిన సీనియర్ నాయకుడు కేసీ త్యాగి కూడా షామా మహ్మద్ కామెంట్స్‌పై స్పందించారు. రోహిత్ శర్మపై షామా మహ్మద్ కామెంట్స్ విషయాన్ని ఓ మీడియా సంస్థ కేసీ త్యాగి దగ్గర ప్రస్తావించగా ఆయన తన స్పందన తెలియజేశారు. కాంగ్రెస్ మహిళా అధికార ప్రతినిధి షామా మహ్మద్ ఆ వ్యాఖ్యలు చేసేముందు రోహిత్ శర్మ సాధించిన భారీ స్కోర్లను చూడాల్సిందని ఆయన వ్యాఖ్యానించారు. అయినా రాజకీయ నాయకులు క్రీడలకు సంబంధించిన విషయాల్లో జోక్యాన్ని తగ్గించుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనతో ఎండుతున్న పంటలు : కొప్పుల ఈశ్వర్

ధర్మారం, మార్చి3 (శ్రీచక్ర): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనతో ధర్మపురి నియోజకవర్గంలో వరి పంటలు ఎండుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో సోమవారం ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు. కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు.ఈ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయిం చడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. అదేవిధంగా సారంగాపూర్ మండలంలోని రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.



# హిందూ దేవాలయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి మంత్రి సుభాష్ తండ్రి సత్యం











రామచంద్రపురం, మార్చి 3(శ్రీచక్ర) : రాష్ట్రంలో హిందూ దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, వాసంశెట్టి సత్యం అన్నారు. సోమవారం రామచంద్రపురంలోని స్వయంభూ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయం నవమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సప్తనది జలాలతో స్వయంభూ అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష చామంతి పూలతో పూజా కార్యక్రమం, అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ దేవాలయాల పరిరక్షణతో పాటు, భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా పలు పటిష్ట చర్యలు తీసుకున్నారని అన్నారు. రామచంద్రపురంలో స్వయంభూ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయం కలిగి ఉండటం ఈ ప్రాంత వాసుల అదృష్టమని పేర్కొన్నారు. శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దయ ఉంటే సద్విద్య మన వెంట ఉన్నట్టేనని, అమ్మవారిని నిత్యం పూజించడం ద్వారా జ్ఞాన సముపార్జన పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కూటమి నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం

---ఆర్జీ టు వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్

----ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు

-----ఓసిపి త్రీ మేనేజర్ కు వినతి పత్రం సమర్పణ

---సమస్యలపై సానుకూలంగా స్పందించిన మేనేజర్

హైదరాబాద్, మార్చి 3(శ్రీచక్ర), సింగరేణి కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలె కాపాడుకుంటాం,, వారి సమస్యల పరిష్కారం కోసం ఎక్కడి దాకైనా వెళ్లడానికి ఐ ఎన్ టి యు సి పక్షాన మేము సిద్ధంగా ఉన్నామని ఐ ఎన్ టి యు సి ఆర్జి టు వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్, కేంద్ర ప్రధాన కార్యదర్శి అక్రమ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఓసిపి త్రీ లో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలపై మేనేజర్ భరత్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలోని సింహభాగం ఉత్పత్తిని అందిస్తున్న ఓసిపి త్రీ కార్మికులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఓసిపి లోని సమస్యలను పరిష్కరించడం ద్వారా ఉత్పత్తి సైతం పెరుగుతుందని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యంగా డంపర్ల యొక్క సస్పెన్షన్లు పూర్తిగా చెడిపోయినందున కార్మికులకు తీవ్రమైన నడుము నొప్పులు వస్తున్నాయన్నారు. దీంతో కార్మికులు రెగ్యులర్గా డ్యూటీలు సైతం చేయలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే హాల్ రోడ్ల పరిస్థితి కూడా కొంత ఇబ్బందిగా మారిందన్నారు. దుమ్ము, ధూళి నివారణకై సరిపడ ట్యాంకర్లను , గ్రేడర్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి మిషనరీ కి సంబంధించి క్యాబిన్లకు ఉన్నటువంటి విండోస్ ను, బీడింగ్లను ఏర్పాటుచేసి ఏసీలు పనిచేసేలా చూడాలన్నారు .ఇకపోతే 60 పార్కింగ్ యార్డులో రెస్ట్ సెల్టర్ ను ఏర్పాటు చేయడంతో పాటు డస్ట్ క్లీనర్ యంత్రాన్ని సైతం ఏర్పాటు చేయాలన్నారు. డ్రిల్ ఆపరేటర్లకు సంబంధించి డ్రిల్లులకు అన్ని విధాల మరమ్మత్తులు చేపించడంతోపాటు వారికి ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ కొరత లేకుండా చూడగలరాన్నారు. పేస్ టుకు సంబంధించి సరిపడా మ్యాన్ పవర్ ను కేటాయించాలన్నారు. అన్ని డంపర్లకు షెడ్యూల్ ప్రకారం వాటర్ సర్వీసింగ్ చేపించాలన్నారు.అదేవిధంగా ఓసిపి లోని జనరల్ మజ్దూర్లను ఒక పనికి కేటాయించిన తర్వాత మరొక పనికి కేటాయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫేస్ టు లో కన్వేయర్ ఆపరేటర్లుగా యాక్టింగ్ చేస్తున్న వారిని ప్రమోషన్స్ ఇచ్చేలా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. టెక్నీషియన్లకు సరిపడా టూల్సును అందించాలన్నారు. వేసవికాలం సమీపిస్తున్నందున ట్రిమ్మెన్లకు సరిపడ రెస్ట్ సెల్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రెస్ట్ హాల్లో దుమ్ము ధూళి, కోతుల బెడద ఉన్నందున పాడైపోయిన విండోస్ ను తొలగించి కొత్త కిటికీలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలు విన్న ఓసిపి 3 గని మేనేజర్ భరత్ కుమార్ మాట్లాడుతూ సత్వరమే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. అంతకుముందు ఓసిపి త్రీ కి చేరుకున్న వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, కేంద్ర ప్రధాన కార్యదర్శి అక్రమ్ వెంట సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించుటకై కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాయింట్ సెంటర్ సెక్రటరీ దశరథం గౌడ్, కేంద్ర నాయకులు సాలిగామ మల్లేష్ తో పాటు ఇతర కేంద్ర, డివిజన్ నాయకు లు సంపత్ రెడ్డి, రవీందర్,భీముని సత్యనారా యణ,కొక్కిరాల శ్రీనివాస్,ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య, ఇట్ల శ్రీనివాస్, వేల్పుల తిరుపతి రెడ్డి,గుర్రం రవి,మల్లికార్జున్, పెగడపల్లి శ్రీను, గాజుల రామచందర్, పోచంపల్లి మధు ,చేరాలు, జనార్దన్ రెడ్డి తో పాటు తదితర కార్మికులు ఉన్నారు.

# బూర్గంపాడు అశ్వాపురం పినపాక కరకగూడెం మణుగూరు మండలంలో బెల్ట్ షాపుల పర్వం..

భద్రాద్రి కొత్తగూడెం (శ్రీచక్ర)పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మద్యం మాఫియా. మండలంలో మూడు షాపులకు అబ్కారీ శాఖ అనుమతివ్వగా ముగ్గురు మద్యం షాపు యజమానులు సిండికేట్ గా మారి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ ఊరూరా మినీ వైన్ షాపులను ఓపెన్ చేశారు. ఎనీ టైం ముందు లభించే విధంగా ఏర్పాట్లు చేసేసుకున్నారు. మద్యంషాపులకు ఒక రేటు.. బెల్టాపులకు ఒక రేటు ఫిక్స్ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. బెల్ట్ షాపులు నడపాలంటే ముందుగా వైన్ షాపులతో ఒప్పందం కుదర్చుకున్నాకే వ్యాపారం సాగించాలి లేదంటే అధికారులతో తనిఖీలు చేయిస్తానంటూ ఓ బినామీ వ్యాపారి మద్యం వ్యాపారంలో సిండి “కేటు” మాయాజాలంలో సాకేతపురి మార్క్ చూపిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. మన వ్యాపారానికి సహకరించుకుంటే మీ మీ బెల్ట్ సంగతి అంతే అంటూ బెల్ట్ షాపుల నిర్వాహకులకు యజమాని హిత బోధ చేస్తున్నట్లు పలువురు గొలుసు కట్టు దుకాణదారులు మీడియా ముఖంగా ఆవేదన వెల్లడించారు. కాగా ఆయన కను సన్నల్లోనే మద్యం సిండికేట్ దందా సాగుతుండగా అడ్డుకోవాల్సిన అధికారులు సైతం జి హుజూర్ అంటూ ఆయనకి వత్తాసు పలుకుతూ తనిఖీలు మరసి ఆ సిండికేట్ సాకేతపురి ఇచ్చే నెలవారి మామూళ్లకే అలవాటు పడి ఆయన కనుసన్నల్లోనే అధికారులు పనిచేస్తున్నట్లుగా స్పష్టం అర్థం అవుతోంది. మండలంలో సాగుతున్న మద్యం సిండికేట్ వ్యాపారంపై పలు పత్రికలు వరుసగా కథనాలు ప్రచురించడమే కాకుండా అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అధికారులు చర్యలు తీసుకుంటామని చెబుతున్నా ఇప్పటి వరకు షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదంటే విధుల్లో వారి వైఖరి ఏంటో స్పష్టంగా అర్థమవుతుంది.మద్యం వ్యాపారులకు


బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి సామాజిక సేవకులు కర్నే బాబురావు పోరాటం

అబ్కారీ అధికారులకు అండర్ స్టాండింగ్ కుదిరిందనే ప్రచారంతో పాటు మండలంలో మద్యం వ్యాపారులకు బెల్ట్ షాపుల నిర్వహాకులకు లెక్క కుదిరిందని సమాచారం. మద్యం వ్యాపారం ఎలా చేసినా అడిగేందుకు అధికారులు అడ్డురారని నేను చూసు కుంటానని మద్యం డాన్ అశ్వాపురం “పెద్దన్న” అభయం ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం . తమకు అడ్డు లేనప్పుడు ఎవరేం చేస్తే ఏంటీ అనే విచ్చల విడితనంతో మండలలో మద్యం సిండికేట్ రెచ్చిపోతోంది.మండలంలో మద్యం కల్తీ కూడా జరుగుతోందని కొంత మంది మందు బాబులు ఆరో పిస్తున్నారు. ఎక్కువ ధరలు కలిగిన మద్యం సీసాల్లో నీళ్లతోపాటు చీప్ లిక్కర్ మందును నింపుతూ కల్తీ దందా చేస్తున్నారంటూ పేర్కొంటుండటం గమనార్హం. లిక్కర్ కంపెనీల నుంచి నాణ్యతతో వస్తున్న బాటిళ్లు, అధిక ధరలు కలిగిన మద్యం సీసాలను కల్తీ చేస్తున్నారంటూ చెబుతుండటం గమనార్హం. ఈ సీసాల మూతలను ఒడుపుతో తొలగించి అందులో నుంచి కొంత మద్యాన్ని పక్కనబెట్టి ఆ స్థానంలో తక్కువ ధర ఉన్న చీప్ లిక్కర్ ను మిక్స్ చేస్తున్నారంటూ చెబుతున్నారు. వాసన రాకుండా స్పిరిట్ కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఆబ్కారి శాఖ కేవలం గుడుంబా పై మాత్రమే దాడులు నిర్వహిస్తారా? పట్టణాలు, పల్లెల నడి బోడ్డులో ఉండి పచ్చని కాపురంలో చిచ్చు పెట్టిటే బెల్ట్ షాపులు మాత్రం కనబడావా? అనిపలు ప్రజాసంఘాల నాయకులలు ముక్తకండంతో ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మణుగూరు ఆబ్కారి శాఖ అధికారులు నిద్ర బత్తు వదిలి బెల్ట్ షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు

# నో ఫ్లయింగ్ జోన్ గా తిరుమల

తిరుమల, మార్చి 3,(శ్రీచక్ర) కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమల క్షేత్రం పవిత్రతను కాపాడేందుకు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సమయం నుండి తిరుమల క్షేత్రానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను చైర్మన్ బీఆర్ నాయుడు తీసుకున్నారు. ఇప్పటికే తిరుమలలో విధులు నిర్వహిస్తున్న అన్యమత ఉద్యోగులను పలువురిని రిలీవ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆలయ పవిత్రతను కాపాడేందుకు నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు టీటీడీ చైర్మన్ లేఖ రాశారు.ఆగమ శాస్త్రం ప్రకారం తిరుమలపై ఎటువంటి విమానాలు వెళ్లకూడదని పండితులు చెబుతుంటారు. అయినప్పటికీ పలుమార్లు విమానాలు ఆలయం పై చక్కర్లు కొట్టిన ఘటనలు సైతం చోటుచేసుకున్నాయి. తిరుమలకు సమీపంలో రేణిగుంట విమానాశ్రయం ఉన్న నేపథ్యంలో, ఇలాంటి ఘటనలు జరిగే అవకాశాలు ఉంటాయని కూడా స్థానికులు అభిప్రాయ పడే పరిస్థితి. కానీ ఆలయ పవిత్రతను కాపాడేందుకు తిరుమల ఆలయం పై నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని ఎప్పటి నుండో డిమాండ్ వినిపిస్తోంది. ఆలయం పై విమానం ఎగరడం అపచారంగా భక్తులు భావిస్తారు. అందుకే తిరుమలను నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించే దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పవచ్చు.తాజాగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు ఇదే అంశానికి సంబంధించి కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖలో తిరుమల క్షేత్రాన్ని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని చైర్మన్ కోరారు. ఆగమశాస్త్రం ఆలయ పవిత్రత, భద్రతతో పాటు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని ఆయన కోరారు. తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలు, ముఖ్యంగా హెలికాప్టర్లు ఇతర వైమానిక కదలికలతో ఆలయం చుట్టూ ఉన్న పవిత్రమైన వాతావరణానికి భంగం కలుగుతుందని చైర్మన్ అభిప్రాయపడ్డారు. తిరుమల యొక్క సాంస్కృతిక ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి నో ఫ్లయింగ్ జోన్ ప్రకటన ముఖ్యమైన అడుగు అవుతుందని లేఖలో చైర్మన్ పేర్కొన్నారు. అయితే చైర్మన్ లేఖపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తిరుమలను నో ఫ్లై ఫ్లయింగ్ జోన్ గా ప్రకటిస్తే ఎప్పటినుండో భక్తులు కోరుతున్న డిమాండ్ నెరవేరినట్లని చెప్పవచ్చు.ప్రతి నెలా మొదటి మంగళవారం స్థానికులకు కల్పించే దర్శనంలో భాగంగా స్థానిక దర్శన కోటా టోకెన్లను టీటీడీ జారీ చేయనున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు తిరుపతి స్థానికులకు మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల స్థానికులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన ఉదయం 5 గంటల నుండి శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు. ఈ విషయాన్ని గమనించి తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన స్థానిక భక్తులు ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది. కాగా ఈనెల 4 వ తేదీన స్థానిక భక్తులకు శ్రీవారి దర్శనభాగ్యం కల్పించనున్నారు.

# మార్చిలోనే మండుతున్న ఎండలు



విజయవాడ, మార్చి 3(శ్రీచక్ర), మార్చి నెలలో ఉష్ణోగ్రతలు మామూలుగానే ఉంటాయి. అటు చలికాలానికి, ఇటు ఎండాకాలానికి మధ్యలో ఉండే నెల కావడంతో పెద్దగా ఉష్ణోగ్రతల నమోదు ఉండదు. కానీ ఈసారి ఫిబ్రవరి నెలలోనే సూర్యుడు సుర్రుమనిపించాడు. ఇప్పుడు మార్చి నెల ప్రారంభమైంది. రోజులు గడిచేకొద్దీ ఉష్ణోగ్రతల పెరుగుదల రికార్డు స్థాయిలో ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ శనివారం కీలక విషయాలు వెల్లడించింది. మార్చి నుంచే సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని స్పష్టం చేసింది. ఏప్రిల్, మే నెలల్లో మరింత ప్రభావం ఉంటుందని, తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని చావు కబురు హాట్‌గా చెప్పింది.ఈ ఏడాది ఫిబ్రవరి నెల మొదటి నుంచే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యాహ్నం పూట ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం భయపడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా భానుడు ప్రతాపం చూపించాడు. దీంతో గత రికార్డులన్నీ చెరిగిపోయాయి. 124 ఏళ్లలోనే అత్యధిక వేడి నెలగా ఫిబ్రవరి నిలిచింది. గత నెలలో సగటున 22 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 1901 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవ్వడం ఇదే తొలిసారి.ఫిబ్రవరిలోనే అల్లాడిపోయిన జనానికి ఈ మార్చి నెల మొదటి నుంచే మరింత చెమట పట్టనుంది. అక్కడా ఇక్కడా అనే తేడా లేకుండా సుర్రుమనిపించేందుకు సూర్యుడు ప్రిపేర్ అయ్యాడు. ఇకపై 36 నుంచి 38 డిగ్రీల మధ్యే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎల్లో అలర్ట్ కూడా జారీ అయింది. రాత్రి పూట కూడా క్రమేపీ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. వడగాల్పుల తీవ్రత కూడా అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు.రాయలసీమ ప్రాంతంలో ఇవాళ, రేపు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందంటున్నారు అధికారులు. దక్షిణ కోస్తాలోనూ సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఉత్తర కోస్తాలోనూ ఇదే తీరు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు గోవా, కొంకణ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణలో ఉష్ణోగ్రతల తీవ్రత పెరగనుంది. వేడి గాలులు కూడా వీచే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు చేసింది. ఫిబ్రవరిలో వర్షపాతం సాధారణం కంటే 50 శాతం తగ్గింది. దీంతో భూమిలో, గాలిలో తేమ శాతం తగ్గింది. వేడి పెరగడానికి ఇదో కారణమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలు తలచుకుని జనం భయపడిపోతున్నారు. వారి భయానికి తగ్గట్టే అధికారులు బ్యాడ్ న్యూస్ చెప్పారు. ఈసారి ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 46 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. గొడుగు వాడితే మంచిది. మజ్జిగ, కొబ్బరి నీళ్లు అధికంగా తీసుకోవడం మొదలు పెట్టాలి. తేలికపాటి ఆహారం తీసుకోవాలి. మసాలా ఫుడ్‌కు దూరంగా ఉండాలి. తరచూ నీళ్లు తాగడం వంటివి చేస్తుండాలి అని నిపుణులు సూచిస్తున్నారు.

# సూపర్ సిక్స్ సగం మందికి కట్...

## బడ్జెట్ కేటాయింపులపై అనుమానాలు

విజయవాడ, మార్చి 3(శ్రీచక్ర), ఏపీలో ఎన్నికలకు ముందు కూటమి నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై విపరీతంగా ప్రచారం చేశారు. ఏపీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తామని వ్యాఖ్యానించారు. కూటమినేతల మాటలు నమ్మిన ప్రజలు తమ ఓట్లు వేసి గెలిపించారు. అప్పటిదాకా అధికారంలో ఉన్న వైసీపీని ప్రతిపక్షంలోకి కూడా పంపించకుండా ఏకపక్ష తీర్పు ఇచ్చారు. 11 స్థానాలకే వైసీపీని పరిమితం చేశారుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు వెంటనే జరిగిపోతుందని ప్రజలు భావించారు. కానీ ఇంతవరకు ఆ దిశగా అడుగులు వేయలేదు. మరోవైపు కేంద్రంలో టిడిపి, జనసేన ఎంపీలు కీలకంగా ఉన్న నేపథ్యంలో ఏపీకి గత బడ్జెట్లో వరాలు కురిసాయి. అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించింది.. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా ఆగిపోయింది. ఇవి రెండు కూటమి ప్రభుత్వానికి కాస్త ఉపశమనం కలిగించాయి. ఇక ఇటీవలి బడ్జెట్లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించింది. నిధుల కేటాయింపును కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. ప్రజల సంక్షేమమే తనకు పరమావధి అని వ్యాఖ్యానించింది. కానీ కేటాయింపులు లెక్కల విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం సమర్ధించుకోలేకపోతోంది. ఇక ఇదే క్రమంలో వైసీపీ నేతలు సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వాన్ని లెక్కలతో విమర్శిస్తున్నారు. అందులో ఒక వీడియో ఆలోచింపజేస్తున్నది.ట్విట్టర్లో పవర్ రేంజర్ ట్రోల్స్ అనే ఐడీలో ఒక వీడియో తెగ సందడి చేస్తోంది.. దానికి " కూటమిని నమ్ముకున్న వాళ్ళ ముఖచిత్రం ఏమిటో" అనే ట్యాగ్ లైన్ ను జత చేశారు. ఆ వీడియోలో ఓ వ్యక్తి ఏపీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ను లెక్కలతో సహా విమర్శిస్తున్నాడు. " ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడికి వెళ్లే విద్యార్థులు 87, 42,000 మంది. ఇందులో 2,42,000 మందిని అనర్హులుగా ప్రకటిస్తే.. 85 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వాల్సి ఉంటుంది. వీరందరికీ అమ్మ ఒడికిగానూ ?15000 చొప్పున ప్రతి ఏడాది ?12, 750 కోట్ల పైచిలుకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. వీటి కోసం ప్రభుత్వం ?9,400 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయించింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరందరికీ ఏటా 20వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తే.. ?10,800 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ?6,300 కోట్లు.. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి 53 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 23 లక్షల కనెక్షన్లను పక్కనపెట్టినా కోటి 30 లక్షల కనెక్షన్లకు.. ఇలా కోతలు పెట్టుకుంటూ పోతే.. సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటి? జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇలా జరగలేదు కదా? జగన్మోహన్ రెడ్డి పరిపాలించిన ఐదు సంవత్సరాల కాలంలో రెండున్నర సంవత్సరాలు కరోనాకే పోయింది కదా.

# దాడి... రాజకీయాలకు సెలవు...

విశాఖపట్టణం, మార్చి 3, రాజకీయాలు.. ఎప్పుడు, ఎలా మారతాయో.. ఏ నాయకుడు.. ఏ క్షణంలో.. కనుమరుగైపోతాడో చెప్పలేని పరిస్థితి. మొన్నటి వరకు రాజకీయాలను ఏలిన వాళ్లు.. ప్రస్తుతానికి కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. తెలుగుదేశంలో సీనియర్ నేతగా చక్రం తిప్పిన దాడి వీరభద్రరావు.. ప్రస్తుతం ఇంటికే పరిమితం అయ్యారట. అనకాపల్లిలో మాస్టారుగా పేరు తెచ్చుకున్న దాడి.. మౌనానికి.. స్వయం కృతాపరాధం కారణమని కొందరంటుంటే.. కనీసం కుమారుడికి కూడా దారి చూపించలేక పోయారని మరికొందరు చెప్పుకుంటున్నారు. దాడి వీరభద్రరావు.. ఉమ్మడి విశాఖ జిల్లాలో పేరు తెచ్చుకున్న నేత. అనకాపల్లి అనగానే టక్కున వీరభద్రరావు పేరు గుర్తొచ్చేంది. రెండు దశాబ్దాలకు పైగా ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఆరేళ్లు ఎమ్మెల్సీగా, మండలి ప్రతిపక్ష నేతగా పనిచేసిన దాడి.. రాజకీయాలకు దూరమైపోయారు. ఎంతో మందికి పాఠాలు చెప్పి జీవితాన్ని ఇచ్చిన ఆయన.. రాజకీయాల్లో వేసిన తప్పటడుగులు వల్లే.. ఈ పరిస్థితి వచ్చిందని రాజకీయ పండితులు చెబుతున్నారు.అనకాపల్లిలో మాస్టారు అంటే తెలియని వాళ్లు ఉండరు. ఔఖీ.. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై.. అందరితోనూ గౌరవంగా మాస్టారని పిలిపించుకున్నారు దాడి వీరభద్రరావు. 1985 నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. మంత్రి అయ్యారు. 2004 వరకూ ఓ వెలుగు వెలిగారు. ఎమ్మెల్యే, మంత్రిగా కీలక పదవులు నిర్వహించారు. 2006 నుంచి 2012 వరకూ శాసనమండలిలో ఎమ్మెల్సీగా.. క్యాబినెట్ ర్యాంకు కలిగిన ప్రతిపక్ష నేతగా వీరభద్రరావు పనిచేశారు.అక్కడ వరకూ దాడి రాజకీయ ప్రయాణం సజావుగానే కొనసాగినా.. ఎక్కడో చోట తప్పటడుగు తప్పదన్నట్లుగా ఆయన పొలిటికల్ కెరీర్ ప్రశ్నార్ధకంగా మారింది. మొదటిసారి ఎమ్మెల్సీగా ఎన్నికై.. పదవీకాలం పూర్తైన తర్వాత.. రెండోసారి ఎమ్మెల్సీగా చేయలేదనే కోపంతో.. రాజకీయ జీవితాన్ని ఇచ్చిన తెలుగుదేశం పార్టీతో విభేదించి.. బయటకు వచ్చేశారు. ఆనాడు జైలులో ఉన్న జగన్‌ను నేరుగా కలసి.. వైసీపీ కండువా కప్పుకున్నారు. అదే.. దాడి జీవితాన్ని పూర్తిగా మార్చిందనే వాదనలు ఉన్నాయి.టీడీపీ నుంచి వైసీపీ గూటికి వచ్చిన దాడి వీరభద్రరావు.. 2014 ఎన్నికల్లో తన కుమారుడు దాడి రత్నాకర్‌కు.. విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి సీటు తెచ్చుకుని ఎన్నికల్లో పోటీ చేయించారు. నిజానికి పొలిటికల్ కెరీర్ అంతా అనకాపల్లిలోనే జరగటంతో.. ఆ కుటుంబాన్ని విశాఖ పశ్చిమ ప్రజలు ఆహ్వానించలేకపోయారు. కొత్త నియోజకవర్గం కావటం, స్థానిక నేతలతో ఎలాంటి పరిచయాలు లేకపోవటంతో దాడి రత్నాకర్‌కు ఓటమి తప్పలేదు.ఊహించని విధంగా ఓటమి ఎదురుకావటంతో ఆయన కాస్త డిప్రెషన్‌కు లోనయ్యారట. పరిపక్వత చెందిన నేతగా.. హుందాగా వ్యవహరించే దాడి వీరభద్రరావు పూర్తిస్థాయిలో వైసీపీలోనే కంటిన్యూ అయ్యింటే.. బాగుండేదని ఆయనకు కాకపోయినా.. ఆయన వారసులకు లైన్ క్లియర్ అయ్యేదనే వాదన ఉంది. 2014 ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందటం.. పోటీ చేసిన చోట కొడుకు రత్నాకర్ ఓటమి చెందడంతో నిలకడలేని రాజకీయ నేతగా. ఆయన ఫ్యాన్ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు.2019 ఎన్నికల నాటి వరకూ.. ఏ పార్టీలోనూ జాయిన్ కాకుండా.. సైలెంట్‌గా ఉన్న దాడి వీరభద్రరావు..వైసీపీ వేవ్ చూసి.. ఆ పార్టీ కచ్చితంగా అధికారం చేపడుతుందనే ఆలోచనతో మళ్లీ వైసీపీలోనే జాయిన్ అయ్యారట. 2019 ఎన్నికల్లో వీరభద్రరావు కుటుంబానికి.. వైసీపీ అధిష్టానం సీటు ఇవ్వలేదు. అంతేకాకుండా.. ఫ్యాన్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ దాడి కుటుంబానికి ఎలాంటి నామినేటెడ్ పదవులు కూడా కేటాయించలేదు. దీంతో.. జగన్‌పై తీవ్రఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేసిన దాడి వీరభద్రరావు వైసీపీకి రాజీనామా చేసి.. 2024 ఎన్నికలకు ముందు మళ్లీ టీడీపీ గూటికి చేరారుమరోసారి తెలుగుదేశం గూటికి చేరిన దాడి వీరభద్రరావు.. తన కుమారుడు రత్నాకర్‌కు అనకాపల్లి సీటు ఇవ్వాలని పట్టుబట్టారట. అయితే ఏపీలో రాజకీయపార్టీలు కూటమిగా ఏర్పడటం.. వారికి కొన్ని సీట్లు కేటాయింటం వల్ల దాడి వీరభద్రరావు ఆశించిన విధంగా రత్నాకర్‌కు సీటు దక్కలేదు. అయినా.. పరిస్థితులను అర్థం చేసుకున్న దాడి వీరభద్రరావు..2004 నుంచి తనకు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న కొణతాల రామకృష్ణకు ఎన్నికలలో సపోర్ట్ చేసి.. అనంతరం సైలెంట్ అయిపోయారట. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఎన్నో నామినేటెడ్ పదవులను మూడు పార్టీల్లోని నాయకులకు ఇస్తూ వచ్చినా.. ఆ జాబితాలో దాడి వీరభద్రరావు కానీ.. ఆయన కుమారుడు రత్నాకర్ పేరు గానీ లేదు. దీంతో ఆయన మరోసారి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే టాక్ నడుస్తోంది.ఎమ్మెల్సీగా పదవీకాలం ముగిసిన తర్వాత వైసీపీలో జాయిన్ కావటం..రాజకీయంగా నిలకడ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అందుకే దాడి వీరభద్రరావు, రత్నాకర్‌కు ఎలాంటి పదవులూ దక్కటం లేదనే చర్చ సాగుతోంది. మరోవైపు.. దాడి వీరభద్రరావు టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత కొడుకు రత్నాకర్‌కు వైసీపీ నుంచి విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో సీటు కేటాయించారు.అప్పటివరకూ దాడి వీరభద్రరావుకు కంచుకోటగా ఉన్న అనకాపల్లి స్థానంలో టీడీపీ నుంచి పీలా గోవింద్‌కు అవకాశం లభించింది. 2019 ఎన్నికల్లో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, 2024 ఎన్నికల్లో కొణతాల రామకృష్ణ వరుసగా గెలుస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో అనకాపల్లి సీటును కూటమి కోసం వదులుకున్న పీలా గోవింద్‌కు.. కీలకమైన నామినేటెడ్ పదవి ఇవ్వడమే కాకుండా.. 2029 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పార్టీ టికెట్ ఇస్తామని హామీ కూడా దక్కినట్లు టాక్ నడుస్తోంది. దీంతో ఆ నియోజకవర్గంలో వీరభద్రరావుకు చెక్ పడిందనే చర్చ సాగుతోంది.గవర సామాజిక వర్గానికి చెందిన దాడి వీరభద్రరావు? తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన టీడీపీని వీడి.. వైసీపీలోకి.. మళ్లీ ఆ పార్టీ నుంచి ఫ్యాన్ పార్టీకి మారటం వల్లే రాజకీయంగా నష్టం జరిగిందనే టాక్ నడుస్తోంది. ఇందువల్లే ఆయనకు నామినేటెడ్ పోస్టు కూడా రాలేదనే పొలిటికల్ వర్గాల్లో టాక్ ఉంది. అదే సామాజికవర్గానికి చెందిన పీలా గోవింద్‌కు.. నామినేటెడ్ పదవితో పాటు 2029 ఎన్నికల్లో సీటు కూడా ఇస్తామని హామీ ఇచ్చారంటే.. దాడి రాజకీయజీవితానికి ఇక స్వస్తేననే వార్తలు గుప్పుమంటున్నాయిఒకప్పుడు సొంత క్యాడర్‌లో అనకాపల్లి రాజకీయాలను చక్రం తిప్పిన.. దాడి వీరభద్రరావు.. సొంత అనుచరగణాన్ని కూడా కోల్పోవలసి వచ్చిందని వార్తలు వినిస్తున్నాయి. దీంతో ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న దాడి కుటుంబంలో.. ఆయన కుమారుడు రత్నాకర్.. అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా గెలిచిన సీఎం రమేష్ వెంట తిరుగుతున్నారనే చర్చ సాగుతోంది.

# సజ్జల మెడపై కత్తి

విజయవాడ, మార్చి 3(శ్రీచక్ర), సీపీ అధికారంలో ఉండగా ఆధిపత్యాన్ని ప్రదర్శించిన సజ్జల రామకృష్ణారెడ్డిని ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది. గత ప్రభుత్వ హయాంలో అన్ని శాఖలను ఆయనే పర్యవేక్షిస్తూ ముఖ్యంగా పదేళ్ల పాటు హోం శాఖను తాను వెనకనుంచి నడిపించారని నాడు విపక్షాలు ఆరోపించాయి. ఆయనకు సకల శాఖల మంత్రిగా కూడా పేరు పెట్టారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సజ్జల సంగతి చూస్తామని నాడు టీడీపీ నేతలు బహిరంగంగానే ప్రకటించారు. అయితే అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలవుతున్నా ఇప్పటి వరకూ సజ్జల రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయకపోవడంపై పార్టీ క్యాడర్ నుంచి టీడీపీ అధినాయకత్వానికి విమర్శలు ఎదురవుతున్నాయి.మిగిలిన నేతలందరూ ఒక ఎత్తు. సజ్జల రామకృష్ణారెడ్డి మరొక ఎత్తు. జగన్ ఆదేశాలను నేరుగా పర్యవేక్షిస్తూ వాటిని అమలు చేయడంలో సజ్జల మాత్రమే ప్రధానంగా వ్యవహరించారని టీడీపీ నేతలు గతంలో ఆరోపణలు చేశారు. మేకతోటి సుచరిత, తానేటి వనిత హోంమంత్రిగా ఉన్న సమయంలో వారి మాట కన్నా సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలే హోంశాఖలో చెల్లుబాటు అయ్యేవని చెబుతారు. నాడు టీడీపీ చీఫ్ చంద్రబాబు నుంచి అనేక మంది నేతలు, కార్యకర్తలు జైలు పాలవ్వడానికి, అక్రమ కేసులు ఎదుర్కొనడానికి కారణం సజ్జల అని పసుపు పార్టీ నేతలు తడుముకోకుండా చెబుతారు. అలాంటి సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో ఎందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారంటూ టీడీపీ క్యాడర్ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తుంది.టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు నారా లోకేశ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను నాడు వైసీపీ నేతలు దూషించినప్పటికీ, వారి కుటుంబ సభ్యులపై అసభ్య పదజాలంతో మీడియా సమావేశాలు పెట్టినప్పటికీ, దానికి కారణం వారు కాదని ఆ స్క్రిప్ట్ సజ్జల రామకృష్ణారెడ్డిదేనని టీడీపీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు. స్వతహాగా జర్నలిస్ట్ కావడంతో ఎవరు ఏం మాట్లాడాలో ముందుగానే సజ్జల నిర్ణయించి స్క్రిప్ట్ తయారు చేసి పంపేవారని, దానికి అనుగుణంగా నేతలు మాట్లాడే వారని వైసీపీ నేతలే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సజ్జల రామకృష్ణారెడ్డిని అలా వదిలేయడం పై టీడీపీ క్యాడర్ గుర్రమంటుంది. ఆయన కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా వింగ్ కు



చీఫ్ గా వ్యవహరిస్తూ టీడీపీ నేతలపై బురద జల్లిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారుదీంతో తర్వాత లక్ష్యం సజ్జల రామకృష్ణారెడ్డి అని ఏపీలో ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. అనేక కేసుల్లో ఆయన ఇప్పటికే ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. కొన్నింటి విషయంలో తనను అరెస్ట్ చేయవద్దంటూ తాజాగా కూడా సజ్జల రామకృష్ణారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయినా సరే టీడీపీ నేతలు మాత్రం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడి, తమ పార్టీ క్యాడర్ పై వేధింపులకు పాల్పడిన ఎవరినీ వదలిపెట్టబోమంటూ నేతలు చెబుతుండటంతో సజ్జల రామకృష్ణారెడ్డి మెడపై కత్తి వేలాడుతుందనే చెప్పాలి. ఎప్పుడైనా... ఏ కేసులోనైనా అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయన్నది టీడీపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.

# బెంగళూరు కేంద్రంగా వైసీపీ పాలిటిక్స్

విజయవాడ, మార్చి 3,(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ లో వైసీపీలో చేరికలకు అంతా సిద్ధమయినట్లు తెలిసింది. సీనియర్ నేతలు ఎక్కువ మంది వైసీపీ వైపు చూస్తున్నారు. ప్రధానంగా జగన్ కూడా తన కుటుంబ సభ్యులు రాజకీయంగా దూరం కావడంతో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా భావించే వారిని పార్టీలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. అది ప్రజల్లో మంచి సంకేతాలను పంపుతుందని, తనకు నైతికంగా బలం పెరుగుతుందని విశ్వసిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య పెరగకపోయినప్పటికీ శాసనసభ స్థానాలు యాభై వరకూ పెరుగుతుండటంతో సీనియర్ నేతల అవసరాన్ని గుర్తించి వారిని పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కీలక సామాజికవర్గానికి చెందిన నేతలతో జగన్ టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. కొందరు నేతలు నేరుగా బెంగళూరుకు వెళ్లి కలిసి వస్తున్నట్లు చెబుతున్నారు. పార్టీలో చేరితే ఖచ్చితంగా అధికారంలోకి రాగానే తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా జగన్ హామీ ఇస్తున్నట్లు సమాచారం. కొందరు సీనియర్ నేతలు రాజకీయాల పట్ల ఆసక్తి చూపకపోయినా, వారి వారసులను పార్టీలోకి తీసుకు వస్తే కొంత వరకూ ఫలితం ఉంటుందని అంచనాలు వేసుకుంటున్నారు. నియోజకవర్గాల వారీగా ఆయన బెంగళూరులోనే రివ్యూ చేసుకుంటూ ఆ నియోజకవర్గాల్లో బలమైన నేతలను పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ లో వైఎస్ కు సన్నిహితులుగా ఉన్న వారు ప్రస్తుతం ఆ పార్టీలోనే ఉన్నా వారు సంతృప్తికరంగా లేరు. ఇది గమనించిన వైఎస్ జగన్ తూర్పు గోదావరి జిల్లాలోని ఒక మాజీ కేంద్ర మంత్రిని సంప్రదించినట్లు సమాచారం. సామాజికవర్గంతో పాటు క్లీన్ ఇమేజ్ ఉన్న ఆ నేతను పార్టీలో చేర్చుకుంటే అతి పెద్దదైన తూర్పు గోదావరి జిల్లాలో పార్టీ మరింత బలపడే అవకాశముందని భావిస్తున్నారు. ఆయన కూడా తనకు ఎంపీ టిక్కెట్ కావాలని కోరగా, అందుకు జగన్ ఓకే చెప్పినట్లు తెలిసింది. ఇప్పటికే పార్టీలో చేరిన సాకే శైలజానాథ్ ద్వారా మరికొందరు కీలక నేతలను పార్టీలో చేరేలా రాయబారం నడుపుతున్నట్లు సమాచారం అందుతుంది. బెంగళూరు నుంచే అంతా రెడీ చేసుకున్న తర్వాత ఫైన్ డే వారికి కండువా కప్పేయాలని జగన్ ఆలోచనగా ఉందంటున్నారు. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలను తీసుకురాగలిగితే తనను టార్గెట్ చేసిన సోదరి వైఎస్ షర్మిలకు కూడా చెక్ పెట్టవచ్చని జగన్ వ్యూహంగా ఉంది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఇప్పటికే వైసీపీవైపు రావడంతో పాటు ఆ పార్టీ గత మూడు ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకపోవడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ తన పార్టీకి మొన్నటి ఎన్నికల్లో నలభై శాతం ఓట్లు వచ్చిన విషయాన్ని కూడా ప్రస్తావిస్తున్నట్లు తెలిసింది.

# స్పోర్ట్స్ న్యూస్

# ఇక్కడ రోహిత్.. అక్కడ సచిన్ రప్పా రప్పా..!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా జోరు కొనసాగుతోంది. లీగ్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌లు నెగ్గి గ్రూప్-ఏ టాపర్‌గా సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. న్యూజిలాండ్‌తో ఆదివారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 44 పరుగుల తేడాతో గెలుపొందింది. పటిష్టమైన న్యూజిలాండ్‌తో పోరు హోరాహోరీగా సాగుతుందని అంతా భావించారు. కానీ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి(5/42) ఐదు వికెట్లతో విజృంభించడంతో ఈ మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. అంతకుముందు బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లను కూడా రోహిత్ సేన మట్టికరిపించింది.ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగే సెమీఫైనల్లోనూ



ఇదే జోరు కనబర్చి ఫైనల్ చేరాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ తర్వాత భారత్, ఆస్ట్రేలియా ఇప్పటి వరకు ఈ ఫార్మాట్‌లో పోటీ పడలేదు. ఈ క్రమంలోనే ఆసీస్‌ను ఓడించి ప్రతీకారం తీర్చుకోవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు సీనియర్ల గైర్హాజరీలో సంచలన ప్రదర్శనతో పాటు వరుణిడి సాయంతో సెమీస్ బెర్త్ దక్కించుకున్న ఆసీస్.. టీమిండియాకు మరోసారి షాకివ్వాలని భావిస్తోంది. టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో పటిష్టంగా ఉండటంతో పాటు సమష్టి ప్రదర్శనలతో విజయం సాధిస్తోంది.మరోవైపు ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో సచిన్ టెండూల్కర్ సారథ్యంలో ఇండియా మాస్టర్స్ సైతం దుమ్మురేపుతోంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గెలిచింది. సచిన్, యువరాజ్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్, అంబటి రాయుడి వంటి దిగ్గజ ఆటగాళ్లు ఆడుతున్న ఈ టోర్నీ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది.శ్రీలంక మాస్టర్స్, ఇంగ్లండ్ మాస్టర్స్, సౌతాఫ్రికా మాస్టర్స్ జట్లను ఓడించిన ఇండియా మాస్టర్స్.. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఫ్యాన్స్ రోహిత్ శర్మతో పాటు సచిన్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఇక్కడ రోహిత్.. అక్కడ సచిన్ రప్పా రప్పా.. రఫ్ఫాడిస్తున్నారని కామెంట్ చేస్తున్నారు.

# షమీ ఔట్.. ఆస్ట్రేలియాతో సెమీఫైనల్ ఆడే భారత తుది జట్టు ఇదే!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. హ్యాట్రిక్ విజయాలతో గ్రూప్-ఏలో టాపర్‌గా నిలిచిన టీమిండియా.. మంగళవారం దుబాయ్ వేదికగా జరిగే తొలి సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ అనంతరం వన్డే ఫార్మాట్‌లో భారత్, ఆస్ట్రేలియా తొలిసారి తలపడుతున్నాయి. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఈ మ్యాచ్‌లోనూ గెలిచి వన్డే ప్రపంచకప్ 2023 ఓటమికి



బదులు తీర్చుకోవాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు గ్రూప్-బీలో ఒకే ఒక్క మ్యాచ్ గెలిచిన ఆసీస్.. వర్షం సాయంతో సెమీఫైనల్ బెర్త్ దక్కించుకుంది. ఇంగ్లండ్‌పై సంచలన విజయాన్నందుకున్న ఆసీస్ అఫ్గానిస్థాన్, సౌతాఫ్రికాతో జరగాల్సిన మ్యాచ్‌లు వర్షంతో రద్దయ్యాయి. దాంతో సరైన మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండా ఆసీస్.. సెమీఫైనల్లో టీమిండియాను ఢీకొంటుంది. మరోవైపు ఆ జట్టుకు సీనియర్ ఆటగాళ్లు అయిన ప్యాట్ కమిన్స్, హాజెల్ వుడ్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినీస్ అందుబాటులో లేరు. కానీ కుర్రాళ్లతో ఆ టీమ్ పటిష్టంగానే ఉంది. అంచనాల్లేకుండా బరిలోకి దిగి టీమిండియాకు షాకివ్వాలనే పట్టుదలతో ఉంది.బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో టీమిండియా పటిష్టంగా ఉంది. ముఖ్యంగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న దుబాయ్ వికెట్‌పై నలుగురు స్పిన్నర్లతో ప్రత్యర్థుల పతనాన్ని శాసిస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. టీమిండియా టాప్-4 బ్యాటర్లలో ఇద్దరు రాణించినా.. ఆసీస్‌ను భారత్ మట్టికరిపిస్తోంది. సెమీస్ పోరుకు టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగే అవకాశం ఉంది.నలుగురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతోనే ఆడనుంది. అయితే న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో మహమ్మద్ షమీకి గాయమైంది. బ్యాటింగ్ సమయంలో పరుగు తీస్తుండగా.. మిచెల్ సాంట్నర్ వేసిన త్రో అతని భుజానికి బలంగా తాకింది. నొప్పితో విలవిలలాడిన షమీ 4 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. ఫిట్‌గా లేకుంటే అతని స్థానంలో హర్షిత్ రానా లేదా అర్ష్‌దీప్ సింగ్ ఆడే ఛాన్స్ ఉంది.బ్యాటింగ్, స్పిన్ విభాగంలో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో ఐదు వికెట్ల ఘనతను అందుకున్న మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని కొనసాగించనున్నారు. ఎక్స్‌ట్రా పేసర్ కావాలనుకుంటే మాత్రం కుల్దీప్ యాదవ్‌పై వేటు పడనుంది. బ్యాటింగ్ విభాగంలో రోహిత్, గిల్ ఓపెనింగ్ చేయనుండగా.. కోహ్లీ, అయ్యర్, రాహుల్, అక్షర్ పటేల్ మిడిలార్డర్‌లో ఆడనున్నారు. జడేజా, హార్దిక్ పాండ్యా ఫినిషర్ రోల్ పోషించనున్నారు.

అది రోహిత్.. పీఆర్ స్టంట్ కాదు: అమిత్ మిశ్రా"అది రోహిత్.. పీఆర్ స్టంట్ కాదు: అమిత్ మిశ్రా"

ఆస్ట్రేలియాతో సెమీఫైనల్.. భారత తుది జట్టు(అంచనా)

రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, మహమ్మద్ షమీ/ హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.

# సెమీస్‌కు ముందు ఆసీస్ జట్టుకు ఎదురుదెబ్బ.. కీలక ఆటగాడు ఔట్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్ లు ఖరారయ్యాయి. తొలి సెమీఫైనల్ మ్యాచ్ లో టీమిండియా ఆస్ట్రేలియాతో తలపడనుండగా.. రెండో సెమీఫైనల్ లో సౌతాఫ్రికా న్యూజిలాండ్ తో తలపడనుంది. సెమీ-ఫైనల్ మ్యాచ్ కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ ఓపెనర్ మాథ్యూ షార్ట్ గాయపడి టోర్నమెంట్ నుంచి వైదొలిగాడు. కానీ అతడి స్థానంలో బలమైన ఆటగాడిని జట్టులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది.ఆస్ట్రేలియా జట్టులో మాథ్యూ షార్ట్ స్థానంలో మరొకరిని ప్రకటించారు. మాథ్యూ షార్ట్ స్థానంలో కూపర్ కొన్నోలీని ఆసీస్ జట్టులోకి తీసుకుంది. కూపర్ కొన్నోలీ మంచి ఆల్‌రౌండర్. కూపర్ కొన్నోలీ బ్యాటింగ్ తో పాటు స్పిన్ బౌలింగ్ లో కూడా ప్రావీణ్యం కలిగి ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు మాథ్యూ షార్ట్ గాయపడ్డాడు. ఈ నేపథ్యంలోనే ఆసీస్ జట్టు మరో ఆటగాడిని జట్టులోకి తీసుకోవాల్సి వచ్చింది.ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఈ మేరకు వెల్లడించాడు. మాథ్యూ షార్ట్ పూర్తిగా ఫిట్ గా లేదని.. గాయం వల్ల సరిగ్గా కదలలేకపోతున్నాడని స్టీవ్ స్మిత్ తెలిపాడు. తదుపరి మ్యాచ్ వరకు కోలుకోవడం కష్టమని పేర్కొన్నాడు. ఈ క్రమంలో మరొకరిని జట్టులోకి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు మీడియాతో మాట్లాడుతూ స్టీవ్ స్మిత్ స్పష్టం చేశాడు.29 ఏళ్ల మాథ్యూ షార్ట్ 2023లో ఆస్ట్రేలియా తరపున వన్డే, టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి మాథ్యూ షార్ట్ ఆస్ట్రేలియా తరఫున 15 వన్డేలు ఆడాడు. ఇందులో రెండు అర్ధ సెంచరీలు చేశాడు. మొత్తంగా వన్డేల్లో 280 పరుగులు చేశాడు. 14 టీ20ల్లో 163.7 స్ట్రైక్ రేట్ తో ఒక అర్ధశతకంతో 293 పరుగులు చేశాడు.

జట్టులోకి కొన్నోలీ

కూపర్ కొన్నోలీని ఆస్ట్రేలియన్ జట్టులో ట్రావెలింగ్ రిజర్వ్‌గా చేర్చారు. కూపర్ కొన్నోలీని ఆస్ట్రేలియా జట్టులో చేర్చడానికి ఐసీసీ టెక్నికల్ కమిటీ ఆమోదం తెలిపింది. కూపర్ కొన్నోలీ గత సంవత్సరం ఇంగ్లాండ్ తో జరిగిన వన్డేలో అరంగేట్రం చేశాడు. అతను ఇప్పటివరకు మూడు వన్డే మ్యాచ్ లు ఆడాడు. కొన్నోలీ బ్యాట్ నుంచి కేవలం 10 పరుగులు మాత్రమే వచ్చాయి. అయితే టీమిండియతో జరిగే సెమీ ఫైనల్ లో ఆడతాడో లేదో కచ్చితంగా తెలియదు. ఆస్ట్రేలియా ప్లేయింగ్ 11లో జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ ను ఓపెనర్ గా చేర్చుకునే అవకాశం ఉంది. ఈ ఇద్దరిలో ఎవరో ఒకరు జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.



# రోహిత్ శర్మది ఆకట్టుకునే ఆకారం కాదు.. టీమిండియా కెప్టెన్‌పై కాంగ్రెస్ మహిళా నేత కామెంట్స్



భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నేత, మాజీ స్పోర్ట్స్ జర్నలిస్ట్ షామా మొహమ్మద్ బాడీ షేమింగ్ కామెంట్స్ చేశారు. రోహిత్ శర్మ చాలా లావుగా ఉంటాడని, ఆయన బరువు తగ్గాల్సిన అవసరం ఉందని తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. అంతేగాక రోహిత్ ఏదో లక్కీగా కెప్టెన్ అయ్యాడని, సచిన్, ద్రవిడ్, గంగూలీ, కోహ్లీ, ధోనీలతో పోల్చితే ఆయన జస్ట్ యావరేజ్ ఆటగాడని వ్యాఖ్యానించారు.ఇప్పటివరకు టీమిండియా కెప్టెన్‌లుగా బాధ్యతలు నిర్వహించిన వారిలో అంతగా ఆకట్టుకోలేని కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రమేనని షామా కామెంట్ చేశారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ 17 బంతుల్లో 15 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకురాలు తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఈ కామెంట్స్ చేశారు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ 44 పరుగుల తేడాతో గెలిచింది. అయినా షామా మహ్మద్ రోహిత్ శర్మపై బాడీ షేమింగ్ కామెంట్స్ చేయడం సంచలనం రేపింది.షామా కామెంట్స్‌పై నెటిజన్‌ల నుంచి సానుకూల, ప్రతికూల స్పందనలు వస్తున్నాయి. షామా అభిమానులు ఆమె వ్యాఖ్యలను సమర్థిస్తుండగా.. పలువురు క్రికెట్ ప్రేమికులు ఆమెపై విమర్శలు గుప్పిస్తున్నారు.

# సినిమాలు తీయాలనుకొని క్రికెటర్ అయ్యాను: వరుణ్ చక్రవర్తి



తన జీవిత ప్రయాణం విభిన్నంగా సాగిందని టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అన్నాడు. తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి తలిచినట్లు.. ఆర్కిటెక్ట్ అయ్యి సినిమాలు తీయాలని కలలు కన్న తాను చివరకు క్రికెటర్‌ను అయ్యానని తెలిపాడు. 26 ఏళ్ల లేటు వయసులో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్నానని చెప్పాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి(5/42) ఐదు వికెట్లతో సత్తా చాటాడు. కెరీర్‌లో ఆడిన రెండో వన్డేలోనే ఐదు వికెట్ల ఫీట్ సాధించిన తొలి భారత బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి చరిత్ర సృష్టించాడు. అతని అసాధారణ ప్రదర్శనతో టీమిండియా 44 పరుగుల భారీ తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది.దుబాయ్ వేదికగానే జరిగిన టీ20 ప్రపంచకప్ 2021లో దారుణంగా విఫలమైన వరుణ్ చక్రవర్తి.. మూడేళ్ల తర్వాత టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చి సంచలన ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో కేకేఆర్ విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించిన వరుణ్ చక్రవర్తికి.. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టడం కలిసొచ్చింది. ముందుగా టీ20ల్లో అవకాశం కల్పించిన గంభీర్.. ఆ తర్వాత వన్డేల్లో చోటిచ్చాడు. అనేక విమర్శల మధ్య ఓ బ్యాటర్‌ను జట్టు నుంచి తప్పించి మరి వరుణ్ చక్రవర్తిని ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపిక చేశాడు. కీలక మ్యాచ్‌లో అవకాశం ఇచ్చి తన నిర్ణయం సరైనదేనని చాటి చెప్పాడు.ఈ సంచలన ప్రదర్శన అనంతరం మీడియాతో మాట్లాడిన వరుణ్ చక్రవర్తి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నేను చాలా ఆలస్యంగా క్రికెట్‌ను మొదలుపెట్టాను. నా 26 ఏళ్ల వయసులో క్రికెట్ ఆడటం ప్రారంభించాను. అంతకుముందు వరకు ఆర్కిటెక్ట్ అయ్యి సినిమాలు తీయాలని కలలు కన్నాను. అందుకే నాకు భిన్నమైన కెరీర్‌లు ఉన్నాయి. ఇది చాలా విచిత్రంగా ఉంటుంది. 26 ఏళ్ల తర్వాత క్రికెట్ గురించి కలలు కనడం మొదలుపెట్టాను. అవన్నీ నిజమవుతున్నాయి కాబట్టే ప్రస్తుతం సంతోషంగా ఉన్నాను.నేను దేవుడిపై భారం వేసి నా ప్రాసెస్‌ను మాత్రమే కొనసాగించాను. ఫలితాలు అవే వచ్చాయి. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో నేను నేర్చుకున్న విషయం ఏంటంటే.. మ్యాచ్ ఆరంభం నుంచే ఆత్మవిశ్వాసం కలిగి ఉండటం. ఛాంపియన్స్ అంతా ఇలానే చేస్తారు. విరాట్ కోహ్లీ, రోహిత్, హార్దిక్‌లను చూసి ఈ విషయాన్ని నేర్చుకున్నాను. అయితే న్యూజిలాండ్‌తో మ్యాచ్ ఆరంభంలో చాలా భయపడ్డాను. వన్డే క్రికెట్ ఆడిన అనుభవం ఎక్కువగా లేకపోవడంతో ఆందోళనకు గురయ్యాను. కానీ మ్యాచ్ సాగుతున్నా కొద్దీ నాపై నాకు నమ్మకం ఏర్పడింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్‌లు తరుచూ మాట్లాడి నాకు అండగా నిలిచారు.' అని వరుణ్ చక్రవర్తి చెప్పుకొచ్చాడు.

# అక్షర్ పటేల్ పాదాలను తాకిన విరాట్ కోహ్లీ..

ఛాంపియన్స్ ట్రోఫీ చివరి లీగ్ మ్యాచ్ లో టీమిండియా న్యూజిలాండ్ ను 44 పరుగుల తేడాతో ఓడించింది ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 249 పరుగులు చేసింది. 250 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో న్యూజిలాండ్ కేవలం 205 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్ లో టీమిండియా దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీ అక్షర్ పటేల్ పాదాలను తాకేందుకు ప్రయత్నించాడు. విరాట్ కోహ్లీ ఇలా చేయడానికి ఓ కారణం ఉంది.ఇప్పుడు అందరి మనస్సులో ఉన్న ప్రశ్న ఏమిటంటే.. విరాట్ ఇలా ఎందుకు చేశాడు? నిజానికి 250 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే సమయంలో న్యూజిలాండ్ జట్టు ఒకానొక సమయంలో మ్యాచ్ పై పట్టు సాధించింది. ముఖ్యంగా కేన్ విలియమ్సన్ క్రీజులో స్థిరంగా నిలబడి ఉన్నాడు. కేన్ విలియమ్సన్ 81 పరుగులు చేసి ఇంకా ఆడుతున్నాడు. కానీ అక్షర్ పటేల్ తన స్పెల్ చివరి బంతికి కేన్ విలియమ్సన్ ను ఔట్ చేసి పెవిలియన్ కు పంపాడు. అక్షర్ వేసిన బంతిని విలియమ్సన్ ముందుకు వచ్చి షాట్ ఆడటానికి ప్రయత్నించాడు. కానీ విలియమ్సన్ బంతిని మిస్ అయ్యాడు. దీంతో వికెట్ల వెనుక ఉన్న కేఎల్ రాహుల్ స్టంపౌట్ చేశాడు.విలియమ్సన్ వికెట్ పై విరాట్ కోహ్లీ ఎంతో ఉత్సాహంగా కనిపించాడు. విరాట్ సంతోషంతో పరిగెత్తి అక్షర్ పటేల్ పాదాలను పట్టుకోవడానికి ప్రయత్నించాడు. ఇంతలో అక్షర్ కూడా నవ్వుతూ కోహ్లీని ఆపుతూ కనిపించాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తమ అద్భుతమై ప్రదర్శనను కొనసాగిస్తోంది. లీగ్ మ్యాచ్ లలో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. మొదట టీమిండియా బంగ్లాదేశ్ ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. అనంతరం పాకిస్థాన్ పై కూడా 6 వికెట్ల తేడాతో గెలిచింది. తాజాగా న్యూజిలాండ్ ను 44 పరుగుల తేడా ఓడించి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా సెమీ ఫైనల్ కు చేరుకుంది.

శ్రీచక్ర



# బంగాళదుంప తింటే బరువు పెరుగుతారా?. ఎలా తింటే మంచిది?




బంగాళదుంప గురించి చాలా మంది అనేక అపోహలు ఉన్నాయి. దీనిని తింటే బరువు పెరుగుతారా? ఎలా తీసుకోవాలి అనే సందేహాలు ఉన్నాయి. బంగాళదుంపలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండడం వల్ల దీనిని బరువు పెరిగే ఆహారంగా భావించడం సహజమే. అయితే, బంగాళదుంపను సరైన పద్ధతిలో, సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకుంటే ఇది ఆరోగ్యానికి హానికరం కాదు. బంగాళదుంపలోని పోషక విలువలు బంగాళదుంప పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్లు, విటమిన్ అ, పొటాషియం, విటమిన్ ః6, డైట్‌రీ ఫైబర్ వంటి పోషకాలు అందిస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉండడం వల్ల, ఇది శరీరంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. కానీ బంగాళదుంపను పక్షవతంగా మరియు అదనపు ప్రాసెసింగ్ లేకుండా తీసుకుంటే, ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." బరువు పెరగడంలో బంగాళదుంప పాత్ర బంగాళదుంపలో అధిక కార్బోహైడ్రేట్లు ఉండటం వలన, ఎక్కువగా తీసుకుంటే అదనపు కేలరీలు శరీరంలో చేరి కొవ్వుగా మారే అవకాశం ఉంటుంది. దీని వల్ల, అధిక పరిమాణంలో తీసుకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేయించిన బంగాళదుంపలు (ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్) అధిక నూనెతో తయారవుతాయి, ఇవి ఆరోగ్యానికి హానికరం. తగిన విధంగా ప్రాసెస్ చేయని బంగాళదుంపలు బరువు పెరిగేందుకు కారణం కావచ్చు. బంగాళదుంపను తగిన పద్ధతిలో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు సరైన విధానంలో బంగాళదుంపలను ఉడకబెట్టిన పద్ధతిలో తీసుకుంటే, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. తక్కువ పరిమాణంలో కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ ప్రాసెసింగ్ ఉన్న బంగాళదుంపలు శరీరానికి తగిన శక్తిని ఇస్తాయి, అందువల్ల ఇది శక్తి వనరుగా ఉపయోగపడుతుంది. బరువు పెరగకుండా తినడం ఎలా? తక్కువ పరిమాణంలో తీసుకోవడం: అధిక పరిమాణంలో కాకుండా, తగిన పరిమాణంలోనే బంగాళదుంపలు తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు చేరకుండా ఉంటుంది. వేయించకుండా ఉడికించడం, ఆవిరిలో వేపడం: ఉడకబెట్టిన బంగాళదుంపలు తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి. అవి నూనె, ఫ్యాట్‌ను తగ్గిస్తాయి, దీనివల్ల బరువు పెరగకుండా ఉంటుంది. సమతుల్య ఆహారంతో కలిపి తినడం: బంగాళదుంపలను ప్రోటీన్, ఇతర కూరగాయలతో కలిపి తింటే శరీరానికి పూర్తి పోషక విలువలు అందుతాయి. "ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!" బంగాళదుంపను తీసుకోవడంలో జాగ్రత్తలు బంగాళదుంపను అధికంగా వేయించి లేదా జంక్ ఫుడ్ రూపంలో తీసుకోవడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఎక్కువ చక్కెర ఉన్నవారికి ఇది తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది, ఎందుకంటే ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. సరైన పద్ధతిలో బంగాళదుంపలను తక్కువ పరిమాణంలో తీసుకుంటే, బరువు పెరిగే సమస్య తలెత్తదు. బంగాళదుంపలను ఆరోగ్యకరంగా తీసుకోవడం వల్ల శక్తిని అందించడంలో సహాయపడుతుంది, బరువు పెరగకుండా శరీరాన్ని సమతుల్యంగా ఉంచుతుంది.

# ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!



ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం అనేది ఆరోగ్య పరిరక్షణలో ఒక చక్కని సహజ పద్ధతిగా పరిగణించబడుతోంది. కరివేపాకు అనేది భారతీయ వంటలలో కీలకంగా ఉపయోగించే పత్రి, కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు మరింత విశాలంగా ఉన్నాయి. ఇది విటమిన్ ం, విటమిన్ ః, విటమిన్ అ, విటమిన్ ఇ, మరియు ఐరన్ వంటి పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయి. 1. జీర్ణశక్తిని మెరుగుపరచడం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది మరియు కడుపులో మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పౌష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." 2. మధుమేహం నియంత్రణ కరివేపాకు మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. ఖాళీ కడుపుతో దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కరివేపాకులో ఉండే యాంటీడయాబెటిక్ గుణాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రోజూ ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే, రక్తంలో గ్లూకోజ్ స్థాయి నిలకడగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. 3. ఐరన్ లోపాన్ని తగ్గించడం కరివేపాకులో పుష్కలంగా ఐరన్ ఉంటుంది, ఇది రక్తహీనత (అనేమియా) సమస్యను తగ్గించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల శరీరంలో ఐరన్ పెరుగుతుంది, తద్వారా రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి మెరుగుపడుతుంది. ముఖ్యంగా మహిళలకు ఇది చాలా ఉపయోగకరం, ఎందుకంటే వారిలో ఐరన్ లోపం ఎక్కువగా ఉంటుంది. 4. శరీరాన్ని డీటాక్స్ చేయడం కరివేపాకు డీటాక్స్ గుణాలు కలిగి ఉంది. ఖాళీ కడుపుతో దీనిని తింటే శరీరం నుండి హానికరమైన టాక్సిన్స్ తొలగిస్తాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది, అలాగే జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. ఇది శరీరాన్ని తేలికగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. "పచ్చిమాంసం ఫ్రిజ్ లో పెట్టి తర్వాత వండుకు తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!" 5. చర్మ సౌందర్యం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ వంటి పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది చర్మంపై ఉన్న ముడతలు, మొటిమలు, ఇతర సమస్యలను తగ్గిస్తుంది. క్రమంగా తినడం వల్ల చర్మం నిగారింపుగా, అందంగా ఉంటుంది. 6. హృదయ ఆరోగ్యం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి, ఇవి హృదయానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకుంటాయి, తద్వారా రక్త ప్రసరణ సరిగా జరుగుతుంది. దీని వల్ల హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకోవడం హృదయ ఆరోగ్యానికి ఉత్తమం. 7. కీళ్ళ నొప్పులు తగ్గడం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల కీళ్ళ నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకుంటే కీళ్ళ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరం. "పచ్చి కొబ్బరి తింటున్నారా? పోషకవిలువలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకోండి! " 8. జుట్టు ఆరోగ్యం కరివేపాకు తినడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే బీటా-కెరోటిన్ , ప్రోటీన్లు జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తాయి, జుట్టు రాలడం తగ్గించి, జుట్టును బలపరుస్తాయి. జుట్టు కాంతివంతంగా ఉండడానికి ఇది సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా ఈ ప్రక్రియను రోజూ పాటించడం వల్ల శరీరం మొత్తం శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

# ఆవలింతలు ఎందుకు వస్తాయో తెలుసా..?



ఆవలింత సాధారణ చర్య, అయితే ఎక్కువగా ఆవలిస్తే ఆలోచించాల్సిన విషయమే. మీరు ఎక్కువగా ఆవలిస్తున్నారా? దానికి కారణాలు ఇక్కడ తెలుసుకోండి, నివారణ మార్గాలను చూడండి. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉండొచ్చు. కొన్ని సాధారణ కారణాలు ఇవే: సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శరీరానికి అవసరమైన విశ్రాంతి లభించదు. దీంతో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శారీరకంగా లేదా మానసికంగా చాలా అలసిపోవడం కూడా ఆవలింతలకు దారితీస్తుంది.ఏమీ చేయకుండా బోర్‌గా ఉంటే ఆవలింతలు రావచ్చు. "మహిళలు లోదుస్తులు వల్ల లాభనష్టాలు ఇవే..!" గదిలో గాలి సరిగా లేకపోతే లేదా ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం వల్ల ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఆవలింతలు వస్తాయి.కొన్ని రకాల మందులు, ముఖ్యంగా నిద్ర మందులు, ఆవలింతలను ప్రేరేపిస్తాయి.స్లీప్ అప్నియా, అలర్జీలు, ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు కూడా ఆవలింతలకు కారణం కావచ్చు.పార్కిన్సన్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి.ఆందోళన, ఒత్తిడి వంటి భావోద్వేగాలు కూడా ఆవలింతలను ప్రేరేపిస్తాయి. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? పావుగంటలోనే మూడుసార్ల కంటే ఎక్కువగా ఆవలిస్తే ఆవలింతలతో పాటు వేరే ఆరోగ్య సమస్యలు కూడా ఉంటే ఆవలింతలు నిద్ర, పని లేదా రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తే ఆవలింతలను తగ్గించడానికి చిట్కాలు: సరిగ్గా నిద్రించండి. రోజూ వ్యాయామం చేయండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.తగినంత నీరు తాగండి.ఒత్తిడిని తగ్గించుకోండి.పరిసరాలను చల్లగా ఉంచండి.కాఫీ, టీ వంటి కాఫీన్ ఉన్న పానీయాలను తక్కువగా తాగండి. " నత్తలు తింటే ఏమౌతుందో తెలుసా..?" కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । ముఖ్యమైన విషయం: ఆవలింతలు సాధారణంగా తీవ్రమైన సమస్య కాదు.


# పండ్లు తినడం మంచిదా? జ్యూస్ తాగడం మంచిదా?



పండ్లు తినడం మంచి ఆరోగ్యకరమైన అలవాటుగా పరిగణించబడుతుంది. పండ్లలోని పోషకాలు, విటమిన్లు, ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అయితే, పండ్లు తినడం మరియు వాటి జ్యూస్ తాగడం మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. రెండింటి వల్ల కలిగే ప్రయోజనాలు, లోపాలు గురించి తెలుసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యకరమైన ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఫైబర్ అధికంగా ఉండటం: పండ్లలో సహజసిద్ధంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది మరియు ప్రాసెస్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. ఫైబర్ హృదయ ఆరోగ్యానికి మంచిది , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "సీతాఫలం ఆకులు కన్పిస్తే ఇంట్లో తెచ్చిపెట్టుకోండి.. ఎందుకంటే?" మధుమేహం ఉన్నవారికి మంచిది: పండ్లలోని చక్కెర సహజమైనది కాబట్టి, ఇది నెమ్మదిగా శరీరంలో శోషితమవుతుంది. దీని వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రించబడతాయి, ఇది మధుమేహం ఉన్నవారికి మంచి పరిష్కారం. యాంటీఆక్సిడెంట్లు అధికం: పండ్లలో విటమిన్ అ, విటమిన్ ం, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి, శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. డీహైడ్రేషన్ నుంచి రక్షించడం: పండ్లు సహజంగా నీటిని కలిగి ఉంటాయి, శరీరాన్ని ఆహ్లాదంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని పండ్లలో 80-90% నీటి శాతం ఉండటం వల్ల దాహం తీర్చడంలో, డీహైడ్రేషన్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. "రోజూ ఈ ఒక్క పండు తింటే చాలు రక్తపోటు రమ్మన్నా రాదు!" జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శరీరానికి తక్షణ శక్తి : జ్యూస్ త్రాగడం ద్వారా శరీరానికి వెంటనే గ్లూకోజ్ అందుతుంది, ఇది తక్షణ శక్తిని అందించడానికి ఉపయోగపడుతుంది. క్రీడాకారులు లేదా శరీర శ్రమ చేసే వారికి ఇది ఒక శక్తి వనరుగా పనిచేస్తుంది. : కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । బీ వెయిట్ మేనేజ్‌మెంట్: కొంతమంది మద్యం, మోటు పదార్థాలను తగ్గించడానికి జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరానికి తేలిక ఉంటుంది. పండ్లు తినడానికి సమయం లేకపోతే, జ్యూస్ త్రాగడం వేగంగా శక్తి ఇవ్వవచ్చు. వివిధ పండ్ల మిశ్రమం: పండ్లను మిక్స్ చేసి జ్యూస్ రూపంలో త్రాగడం ద్వారా వేర్వేరు పండ్లలోని పోషకాలను ఒకేసారి తీసుకోవచ్చు. ఈ పండ్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి!!" తేడాలు - లోపాలు ఫైబర్ లోపం: పండ్లను తినేటప్పుడు అందే ఫైబర్, జ్యూస్ తీసుకోవడం ద్వారా అందదు. జ్యూస్ త్రాగేటప్పుడు ఫైబర్ తొలగిపోతుంది, ఇది జీర్ణ ప్రక్రియలో కొంత నెమ్మదింపుగా ఉంటుంది. చక్కెర అధిక శాతం: జ్యూస్ తీసుకోవడం వల్ల పండ్లలోని సహజ చక్కెర నేరుగా శరీరానికి అందుతుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను త్వరగా పెంచుతుంది, ఇది మధుమేహం ఉన్నవారికి, లేదా అధిక బరువు ఉన్నవారికి నష్టం కలిగిస్తుంది. తక్కువ తృప్తి: పండ్లను తిన్నప్పుడు తృప్తి త్వరగా కలుగుతుంది, కానీ జ్యూస్ త్రాగినప్పుడు ఈ తృప్తి ఉండదు. దీనివల్ల ఎక్కువ మోతాదులో జ్యూస్ త్రాగి అదనపు క్యాలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. కృత్రిమ పదార్థాల మిశ్రమం: మార్కెట్లో లభించే పండ్ల రసాల్లో రసాయనాలు, కృత్రిమ చక్కెరలు కలపడం వల్ల అవి ఆరోగ్యానికి మంచి ఎంపిక కాకపోవచ్చు. ఇలాంటి వాటిలో ఆరోగ్యకరమైన పోషకాలు తగ్గిపోతాయి. పండ్లను సహజసిద్ధంగా తినడం చాలా మంచిది, ఎందుకంటే ఫైబర్ సహా ఇతర పోషకాలు పొందవచ్చు. జ్యూస్ త్రాగడం కూడా మంచిదే కానీ, అది ఎక్కువ చక్కెర తీసుకోకూడదని జాగ్రత్తగా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కాపాడుకునేందుకు రోజుకు కొన్ని పండ్లను తినడం ఉత్తమ ఎంపిక.

# రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాస్తే మంచిదేనా?

రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం అనేది చాలా మంది పాటించే సంప్రదాయం. దీని వల్ల జుట్టు ఆరోగ్యానికి కొంత మేలు జరుగుతుందని విశ్వసిస్తారు. అయితే, ఇది ప్రతి ఒక్కరికీ సరిపోదు, ఎందుకంటే జుట్టు రకం, ఆరోగ్య పరిస్థితి, తల చర్మం రకాన్ని బట్టి ఆయిల్ రాయడం మంచిదా లేదా అనేది మారుతుంటుంది. ఇది మంచి ఫలితాలను ఇవ్వాలంటే కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించాలి. రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు: జుట్టుకు పోషణ: ఆయిల్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్స్ జుట్టు వేర్లను బలపరుస్తాయి. తల చర్మంలో లోతుగా చేరి పోషణ ఇస్తుంది. ఉదాహరణకు, కొబ్బరి నూనె, ఆముదం నూనె వంటి వాటిలో విటమిన్ ఇ, లౌరిక్ యాసిడ్ వంటి పోషకాలు ఉండడం వల్ల జుట్టు కుదుళ్ళు బలపడతాయి. " బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..?" జుట్టు పెరుగుదల: తల చర్మానికి తగిన ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, ఇది జుట్టు కుదుళ్ళను ఉత్తేజపరచి జుట్టు పెరుగుదలను సులభతరం చేస్తుంది. చుండ్రు సమస్యల నివారణ: నీలగిరి, టీ ట్రీ ఆయిల్‌లలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రు, తల చర్మ సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రంతా ఈ ఆయిల్ తల చర్మంలో ఉండడం వల్ల ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయి. జుట్టు తేమను నిలుపుకోవడం: రాత్రిపూట ఆయిల్ రాస్తే జుట్టులో తేమ నిలుపుకుంటుంది. పొడిగా ఉన్న చర్మం ఉన్నవారు ఈ పద్ధతిని పాటించడం వల్ల తల చర్మం పొడిబారకుండా ఉంటుంది. "జుట్టు రాలుతుందని చింతించవద్దు.. ఈ సింపుల్ ట్రిక్స్‌తో నివారించుకోండి." జుట్టుకు రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే సమస్యలు: అతి తేలికపాటి తల చర్మం: కొంతమందికి చర్మం ఎక్కువ సెన్సిటివ్‌గా ఉండడం వల్ల రాత్రంతా ఆయిల్ పెట్టుకుని ఉండటం వల్ల పొల్లు, మొటిమలు వస్తాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ రాయడం అంత మంచిది కాదు. జుట్టు రేచేతనంతో సమస్య: కొంతమంది వ్యక్తులు నిద్రలో తరచూ పక్కన తిరుగుతారు. ఇది ఉండే తల చర్మం లేదా బెడ్డు మీద జుట్టు రేచేయడం జరిగి, తల చర్మానికి ఇబ్బంది కలిగించే అవకాశముంది. తల చర్మం తక్కువ శుభ్రంగా ఉండడం: కొన్ని రకాల తల చర్మం సాధారణంగా తేమ ఎక్కువగా ఉంచుతుంది. దీనికి ఆయిల్ రాస్తే పొటాషియం, పొల్లు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.



"జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే ఆయుర్వేద మూలికలు ఇవే!.. ఇంట్లోనే ఇలా ట్రై చేయండి" ఆయిల్ రాయడంలో పాటించాల్సిన జాగ్రత్తలు: తగిన నూనెను ఎంపిక చేసుకోండి: మీ తల చర్మం రకం, జుట్టు అవసరాలు చూసుకుని ఆయిల్ ఎంచుకోవడం మంచిది. కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె వంటి నూనెలు ఎక్కువ మందికి ఉపయోగపడతాయి. పరిమిత మోతాదులో రాయడం: ఎక్కువ మోతాదులో కాకుండా తగిన పరిమాణంలో మాత్రమే ఆయిల్ రాయడం మంచిది. ఎక్కువ ఆయిల్ రాస్తే తల చర్మం, జుట్టు బరువుగా అనిపిస్తుంది. అదే రోజున కడగడం: రాత్రి ఆయిల్ రాసుకున్న తర్వాత మరుసటి రోజు తేలికగా ఒక స్నానం చేసి, ఆరిపోవటానికి వీలుగా శుభ్రం చేసుకోవాలి. మరుసటి రోజున స్నానం చేయకపోతే తల చర్మంలో మురికి పేరుకునే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం, మంచి తల చర్మం కలిగినవారికి, జుట్టు పొడిగా ఉండే వారికి మంచి పరిష్కారంగా ఉంటుంది. అయితే, ప్రతి ఒక్కరికి రాత్రిపూట ఆయిల్ రాయడం అనేది అనువైనది కాదని గుర్తుంచుకోవాలి



# సినిమా



## సూర్య 'రెట్రో'.. 'సితార' పెద్ద ప్లానే..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య హైలీ యాంటిసిపేటరీ మూవీ రెట్రోతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తోంది. 2డీ ఎంటర్టైన్మెంట్స్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ గ్రాండ్ గా రూపొందిస్తున్నాయి. యాక్షన్, రొమాన్స్, ఎమోషనల్ అంశాలతో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందుతున్న రెట్రో సినిమా నుంచి ఇప్పటికే గ్లింప్స్ రిలీజ్ అవ్వగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. అదే సమయంలో మూవీని సమ్మర్ కానుకగా మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ గా విడుదల చేయనున్నామని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. అయితే రెట్రో తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్ ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ సొంతం చేసుకుంది. ఆ విషయాన్ని ఇటీవల నిర్మాత నాగవంశీ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. తాము అద్భుతాలు సృష్టించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రెట్రో రైట్స్ దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. దాంతోపాటు సూర్య వైల్డ్ పోస్టర్ ను రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు విషయం వైరల్ గా మారగా.. సితార దూకుడు ఓ రేంజ్ లో ఉందని అంతా కొనియాడుతున్నారు. అదే సమయంలో సూర్యకు ప్రీ డెబ్యూ గిఫ్ట్ ఇచ్చేందుకు నాగవంశీ ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. సితార బ్యానర్ పై సూర్య త్వరలోనే డైరెక్ట్ తెలుగు మూవీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న సూర్యకు ఇప్పుడు నాగవంశీ గిఫ్ట్ ఇవ్వనున్నారని చెబుతున్నారు. అయితే నాగవంశీ.. తెలుగులో గ్రాండ్ గా చిత్రాలను రిలీజ్ చేస్తుంటారు. కోలీవుడ్ స్టార్ హీరో లియో మూవీని భారీగా విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు అంతకుమించిన విధంగా ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే సూర్యకు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉంది. కానీ రీసెంట్ గా కంగువా మూవీతో అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆయన రెట్రోపై ఆశలు పెట్టుకున్నారు. మంచి హిట్ కొట్టాలని చేస్తున్నారు. అదే సమయంలో తమ బ్యానర్ పై డైరెక్ట్ ఫస్ట్ తెలుగు మూవీ చేయనున్న సూర్యకు రెట్రోతో అడ్వాన్స్ గా హిట్ ఇవ్వాలని చేస్తోంది. రెట్రో విజయం సాధిస్తే.. ఆయన తొలి తెలుగు మూవీకి మంచి ఉపయోగమవుతుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## ఢిల్లీ నుంచి కాకినాడ తీరానికి చేరుతారా?

ఆర్సీ 16 షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లో షూటింగ్ జరుగుతోంది. క్రికెట్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. రామ్ చరణ్ సహా ప్రధాన తారాగణమంతా షూట్ లో పాల్గొంటున్నారు. ఈ వారం తో ఈ షెడ్యూల్ పూర్తవుతుంది. తదుపరి షెడ్యూల్ రాజధాని ఢిల్లీలో మొదలవుతుంది. అక్కడ రెజ్లింగ్ కుస్తీ పోటీలకు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరిస్తారని తెలుస్తోంది. ఇందులో చరణ్ సహా ప్రధాన తారాగణమంతా పాల్గొంటుంది. అక్కడ కొన్ని రోజుల పాటు నిరవధికంగా షూటింగ్ చేస్తారని సమాచారం. కుస్తీకి సంబంధించిన సన్నివేశాలకు ఢిల్లీకి సంబంధం ఉండటంతోనే బుచ్చిబాబు ప్రత్యేకంగా ప్లాన్ చేసి ఢిల్లీకి వెళ్తున్నాడు. అయితే ఇదే షెడ్యూల్ లో భాగంగా ఆ సన్ని వేశాలకు కంటున్యూటీగా కాకినాడలో కూడా మరికొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. కాకినాడలో ఉప్పాడ బీచ్ సమీపంలో ఈ సన్నివేశాలకు సంబంధించి షూట్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిసింది. కాకినాడకు సంబంధించిన సన్నివేశాలు ప్లాష్ బ్యాక్ లో వస్తాయని మేకర్స్ నుంచి లీకులందుతున్నాయి. అవి ఎంతో సాహసోపేతంగా ఉంటాయని వినిపిస్తుంది. మొత్తానికి బుచ్చిబాబు





తన స్థానిక ప్రాంతమైన కాకినాడ ఉప్పాడను మరో సారి తన సినిమాలో హైలైట్ చేయడం విశేషం. తొలి చిత్రం 'ఉప్పెన'లో చాలా భాగం షూటింగ్ ఉప్పాడ సమీపంలోనే చేసారు. ఆసినిమా మంచి విజయం సాధించింది. మళ్లీ ఇప్పుడు రెండవ సినిమా విషయంలోనూ బీచ్ నేపథ్యాన్ని ఎంపిక చేసుకుని అదే సెంటిమెంట్ ని రిపీట్ చేస్తున్నాడు. ఈ సినిమా విషయంలో చరణ్ అండ్ కో కాన్ఫిడెంట్ గా ఉన్న సంగతి తెలిసిందే.

## చిరూ కోసం వైజాగ్ పార్క్ హోటల్ లో అనిల్ మకాం



రాజమౌళి తర్వాత టాలీవుడ్ లో ఫ్లాప్ లేని డైరెక్టర్ గా అనిల్ రావిపూడి పేరు సంపాదించుకున్నాడు. ఇప్పటివరకు ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమాలన్నీ సూపర్ హిట్లే. కమర్షియల్ డైరెక్టర్ గా సక్సెస్ అయిన అనిల్ రావిపూడి ప్రతీ సినిమా కథను మొదలుపెట్టే ముందు ఓ విషయాన్ని సెంటిమెంట్ గా భావిస్తాడట. తన ప్రతీ సినిమా స్క్రిప్ట్ ను అనిల్ వైజాగ్ లోనే రాసుకుంటాడట. తనకు వైజాగ్ కు ఎంతో అనుబంధముందని, అందుకే ప్రతీ కథ కోసం వైజాగ్ లోనే మకాం వేస్తానని చెప్పిన అనిల్, స్క్రిప్ట్ పూర్తయ్యాక సింహాచలం అప్పన్న స్వామి, సంపత్ వినాయక స్వామి దగ్గర స్క్రిప్ట్ పెట్టి పూజ చేయించి వారి ఆశీస్సులతోనే సినిమాను మొదలుపెడతానని గతంలో చాలా సార్లు చెప్పాడు. ఇప్పటివరకు తాను తీసిన ప్రతీ సినిమా స్క్రిప్ట్ వైజాగ్ లోనే పుట్టిందని, ప్రతీ సినిమా తనకు బ్లాక్ బస్టర్ ను అందించి తనని సక్సెస్ఫుల్ డైరెక్టర్ ని చేసిందని చెప్పిన అనిల్ ఇప్పుడు మరోసారి వైజాగ్ లో మకాం వేశాడు. రీసెంట్ గా సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ తర్వాత అనిల్, మెగాస్టార్ చిరంజీవితో నెక్ట్స్ మూవీని చేయనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే వైజాగ్ వెళ్లిన అనిల్ పార్క్ హోటల్ లో ఇవాళ్టి నుంచి మెగాస్టార్ సినిమా కోసం స్క్రిప్ట్ ను రెడీ చేసే పనిలో ఉండనున్నాడు. త్వరలోనే స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసి మూడు నాలుగు వారాల్లో చిరంజీవికి ఫైనల్ నెరేషన్ ఇవ్వనున్నట్టు అనిల్ ఆల్రెడీ చెప్పాడు. చిరంజీవితో తాను చేయబోయే సినిమా అందరి అంచనాలను అందుకునేలా ఉంటుందని అనిల్ చెప్పాడు. ఇదిలా ఉంటే ఇప్పుడు మెగా ఫ్యాన్స్ ఫోకస్ మొత్తం అనిల్ రావిపూడి పైనే ఉంది. ఇప్పటికే వెంకీ, బాలయ్యతో మంచి ఎంటర్టైనర్ మూవీస్ చేసిన అనిల్, చిరూ కామెడీ టైమింగ్ ను వాడుకుని ఎలాంటి కామెడీని పండిస్తాడో అని చూడ్డానికి అందరూ వెయిట్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాను నెక్ట్స్ ఇయర్ సంక్రాంతి రిలీజ్ టార్గెట్ గా తెరకెక్కనుంది.



## బాబోయ్ సామ్ 110 కేజీలు ఎత్తేసింది!

హీరోయిన్స్ సుకుమారంగా ఉంటారు, వారు ఎక్కువ సమయం ఎండలో ఉండలేరు, ఎక్కువ బరువు మోయలేరు, ఎక్కువ కష్టపడలేరు అనుకుంటారు. కానీ హీరోలతో సమానంగా వర్కౌట్స్ చేస్తారు అనే విషయం గతంలోనే చాలా సార్లు వెల్లడి అయింది. హీరోయిన్స్ స్లిమ్‌గా ఫిట్‌గా అందంగా ఉండటం కోసం హీరోలకు ఏమాత్రం తగ్గకుండా వర్కౌట్స్ చేస్తారు. ముఖ్యంగా సమంత వంటి స్టార్ హీరోయిన్స్ ప్రతి రోజు గంటల తరబడి జిమ్‌లో వర్కౌట్‌లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా సమంత చేసిన ఒక ఫీట్ సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. సమంత వంటి బక్క పలుచని అమ్మాయి 110 కేజీల బరువు ఎత్తడం మామూలు విషయం కాదు. ంశ్రీబనీ ఖీవజీట – ఢిల్లీ నుంచి కాకినాడ తీరానికి చేరుతారా? సాధారణంగా చేతులతో వెయిట్ లిఫ్ట్ చేస్తారు. అది కండలు రావడానికి ఉపయోగపడుతుంది. కానీ బాడీ మొత్తం ఫిట్‌గా ఉండాలంటే రకరకాలుగా వర్కౌట్స్ చేయాల్సి ఉంటుంది. తాజాగా సమంత తన హిప్‌తో బరువును ఎత్తింది. చేతులు, కాళ్ల మీద కూర్చుని పొట్ట, నడుము భాగంతో బరువు ఎత్తి అందరిని సర్‌ప్రైజ్ చేసింది. సమంత అలా పది ఇరవై కేజీల బరువు ఎత్తలేదు. ఏకంగా 110 కేజీల బరువు సునాయాసంగా ఎత్తింది. అంత బరువైన వెయిట్ లిఫ్ట్‌ను ఎలా ఎత్తారు అంటూ నెటిజన్స్ షాక్ అవుతున్నారు. సమంత చాలా ఫిట్‌గా ఉంటారు. ఆమె రెగ్యులర్‌గా గంటల తరబడి ఫిట్‌నెస్ కోసం వర్కౌట్‌లు చేస్తూ ఉంటారు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయిన్‌గా బాలీవుడ్‌కి పరిమితం అయిన సమంత కోలీవుడ్, టాలీవుడ్ సినిమాల్లో ఎప్పుడు నటిస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బాలీవుడ్ సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లను సైతం ఈమె చేస్తుందనే విషయం తెల్సిందే. నాగ చైతన్యతో విడాకుల తర్వాత పూర్తిగా బాలీవుడ్‌కి మారే ఆలోచనలో సమంత ఉంది అనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికి అక్కడే సినిమాలు, సిరీస్‌లు చేస్తుంది కనుక కచ్చితంగా బాలీవుడ్‌లోనే ఈమె సినిమాలు చేస్తుందేమో అనే అభిప్రాయంను ఇండస్ట్రీ వర్గాల వారు సైతం వ్యక్తం చేస్తున్నారు. సమంత టాలీవుడ్‌లో నటించేందుకు ఓకే చెప్తే ఇప్పటికీ వరుసగా సినిమా ఆఫర్లు వస్తాయి. ఫ్యామిలీ మ్యాన్ కొత్త సీజన్‌లో సమంత నటిస్తుందా అనే విషయమై అంతా చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కొత్త సీజన్‌కి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి సమంత ఉందా అనే చర్చ మొదలైంది. ఫ్యామిలీ మ్యాన్ కాకుండా మరో వెబ్ సిరీస్‌లో సమంత నటిస్తుంది. ఆ వెబ్ సిరీస్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సిటాడెల్ కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో సమంత ముందు ముందు మరిన్ని వెబ్ సిరీస్‌లను చేయాలనే ఆసక్తిని కనబర్చుతుందని సమాచారం అందుతోంది. సమంత బాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే సామ్ సినిమా అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి.



Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com.